ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003.

ఉదయం ★ ★ Regd: A-369.

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-60

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంగు వరకు	
కంట్రాక్టు కాలం అంగు 15	4-00
100 అం 12 నెలలు	3-01
కంపెనీలు, బెంకరు. కోర్టు వోటీములు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-01

110365

సంపుటి: 2 సంచిక: 271 ★ సికిందరాబాద్, 16-7-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

గాల్వాన్ స్థావరాన్ని చైనా సైనికులు చుట్టుముట్టనే లేదట

భారతదళమే తమ బలాలను దిగ్బంధం చేసినట్టు పెకింగ్ ప్రభుత్వం బుకాయింపు

గాల్వాన్ లోయలోకి అదనపు చైనీస్ దళాల తరలింపు

డార్జిలింగ్‌లో విశ్వసనీయవర్గాల వార్తలు

డార్జిలింగ్, జూలై 15

గాల్వాన్ లోయలోని చైనా అదనపు సేనలను తరలిస్తున్నట్టు ఇక్కడి విశ్వసనీయ వర్గాలంటాయి. తెలుపుతున్నారు పింగియాంగ్-టిబెట్ రహదారిలో చైనా సేనల సంచలనం ఎక్కువయినట్టు దర్శనమిస్తోంది. తీవ్రగా, లోంగ్ క్లాల ద్వారా చైనా సైనికులు సోయా మైదానంలోని ప్రవేశిస్తున్నారట. సోయా మైదానంలోని భారతీయుల అయుధాలు. మందుగుండు శాతం గిరి శేరవేస్తున్నట్టు కూడా తెలుస్తున్నది. (యు.ఎన్. ఐ.)

రువాండా, బురుండీలకు సమితి సభ్యత్వసమస్య

విచారణ చేసేందుకై ఈ నెలలో భద్రతా మండలి సమావేశం

అర్యాజ్యాగమితి జూలై 15

రువాండా, బురుండీలకు సమితి సభ్యత్వాన్ని అభివృద్ధి చేయ వలసినదిగా [illegible] చేసేందుకై ఈ నెలాఖరు [illegible] భద్రతామండలి సమావేశమవుతుంది. అధ్యక్షుడుగా అర్జెంటీనా తెలిపారు. (యు.ఎన్.ఐ.)

స్వాతంత్ర్య పిడికి పూరం ప్రథమ ప్రకటన మహాసంగ్రామంలోని ఈ రెండు అధికార్ రాజ్యాలు బెల్జియం ఫ్రాంబ్రిండ ఉన్నాయి. నాడా రాజ్యసమితి ఆదేశం క్రింద 1946 వరకూ అటు ధర్మకర్తృత్వ విధానం క్రింద ఆ రాజ్యాలను బెల్జియం పాలించింది.

ఈ నెల ఒకటవ స్వాతంత్ర్యం పిడ్రించగానే సమితి సభ్యత్వానికి ఆ రాజ్యాలు తరలాన్తు పెట్టుకొన్న విషయం పాఠకులకు విదితమే. (ఎ.పి.)

ఎంతో కాలంగా తమగస్తీ కేంద్రం ఆ ప్రదేశంలోనే ఉన్నట్టు వితండవాదం

న్యూఢిల్లీ జూలై 15

గాల్వాన్ లోయలోని భారత గస్తీ స్థావరాన్ని చుట్టు ముట్టటంపట్ల ఆక్షేపణ తెలుపుతూ ఈ నెల 10వ తేదీన ఇండియా పంపిన లేఖకు సమాధానమిస్తూ అదంతా కేవలం అభూత కల్పనగా పెకింగ్ ప్రభుత్వం అభివర్ణించింది.

ఈ నెల 18వ తేదీన పెకింగ్ ప్రభుత్వం భారత దేశానికి లేఖను పంపింది. రేపు లేఖ విడుదల కావచ్చు

భారత గస్తీ స్థావరాన్ని చుట్టుముట్టి నపనియాన్ని నిరాకరించటమేకాక తమ భూభాగంలో తమ సేనలే గత 8 రోజులుగా భారత బలాలు చుట్టుముట్టినట్టు పెకింగ్ ప్రభుత్వం ప్రత్యారోపణ చేసింది.

భారత సైన్యాలకు బాధ్యతమంచి తప్పించేందుకై ఇటువంటి సంఘటనలను కట్టుకథలుగా అల్లటానికి ఇండియా పాల్పడుతున్నట్టు చైనా నిందించింది.

గాల్వాన్ లోయలోని తమ స్థావరం వివరాలను ప్రథమ పర్యాయం చైనా వెల్లడిస్తూ ఎంతో కాలంగా అదక్కడ ఉన్నట్టు చైనా వాదించింది. ఆ స్థావరం ఉన్న స్థానాన్ని పేర్కొంటూ అది పూర్తిగా చైనా భూభాగంలోనే ఉన్నట్టు కూడా చైనా వాదించటం జరిగింది.

భారత సైనికులు ఈ స్థావరాన్ని అన్ని వైపులనుంచి చుట్టుకొని భూభాగంలో సంబంధాలు లేకుండా చేసినట్టు చైనా. ఇండియా చైనపై ఆరోపించింది.

ఈ స్థావరంనుంచి గాల్వాన్ నది ఎగువ ప్రాంతంలో గస్తీ చర్యలకై ఈ నెల 4వ తేదీనాడు వెళ్ళి చైనా సైనికులకు భారత దళాలు కనపడనే లేదట. ఈ నెల 6వ తేదీనాడు వారు తమగస్తీ చర్యలను ముగించిన మీదటనే వారిని భారత స్థావరం నిరోధించినట్టు ఆలేఖ పేర్కొంటున్నది. భారతస్థావరమే అక్కడ ఉండి ఉండి ఈ నెల 4వ తేదీ తమ సైనికులు ఆ నదీ పరిధావ ఏలా వెళ్ళగలిగి ఉండే వారని చైనా ప్రశ్నించి సవాలు చేసింది.

పాయధ సంఘర్షణలో క్షణంలో చైనా రెచ్చగొట్టే నిమిత్తం చైనా స్థావరాన్ని చుట్టుముట్టిన అనంతరమే ఈ నెల 7 9 తేదీలమధ్యకాలంలో భారత సైనికులు అదనపు బలాలను పాధ పంపత్తిని పొందారని ఈ లేఖ పేర్కొన్నది.

భారత సైనికులు గాల్వానది ఎగువకు పురోగమించి చైనా బలాలను 50 గజాల దూరంలో వరకూ వచ్చి చుట్టుముట్టినట్టు చైనా ఆరోపించింది

ఈ నెల 11 వ తేదీన ఇండియాకు చెందిన రెండు హెలికాప్టర్లు అదనపు బలాన్ని ఈ స్థావరానికి తిరలించామని అదే రోజున భారత సైనికులు గాల్వాన్ వద్దకు 9 కిలోమీటర్ల దూరంవచ్చి మరోబలవత్తరమైన స్థావరాన్ని నెలకొల్పుకొన్నారని కూడా ఈ లేఖ ఆరోపించింది

చైనా ప్రభుత్వం పంపిన ఈ లేఖ 19 వ తేదీనాడు అర్ధరాత్రి ఇండియాకు అందచేసారు. ఈ నెల 10 వ తేదీనాటి ఇండియా ప్రభుత్వం లేఖ ఆదేరోజు రాత్రి 9 గంటలకు చైనా రాయబారికి అందచేసారు. యు.ఎన్.ఎన్.)

సరిహద్దు వివాదం లేని పక్షంలో....

ఇండియా అప్రసన్నత్వం చేసివుండేదని డాక్టర్ రాజేంద్రప్రసాద్ వెల్లడి

హైదరాబాదు జూలై 15

సరిహద్దుపై చైనా పదేపదే దురాక్రమణ చర్యలు జరిపివుండని పక్షంలో ఇండియా చాలాకాలం క్రితమే అయుధ విపర్యయను పాటించేదని మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు వెల్లడించారు.

డాక్టర్ ప్రసాద్ లేక్ వ్యూ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ మండలి ప్రతినిధులనుద్దేశించి ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ప్రపంచంలో నేడు కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితికి మూలకారణం మనం శోధించేవని సిద్ధాంతాలలో వచ్చిన విభేదాలు కారణం కాదని, గాంధీజీ బోధించిన అహింసా సిద్ధాంతమే ప్రపంచంలో యుద్ధ ప్రమాదాన్ని నివారించడానికి తోడ్పడగలుగుతుందని డాక్టర్ ప్రసాద్ వివరించారు

ప్రతినిధి వర్గ సభ్యుల పేర్లు: ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ మండలి అధ్యక్షుడు శ్రీ కె. యల్. ఖాన్. కార్యదర్శి శ్రీ యం. యం మోహన్, ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ప్రజా సంబంధాల అధికారి శ్రీ పి. వి. రామకృష్ణరావు శ్రీ గులాం హుసేన్ శ్రీ రజ్వీ శ్రీ యం. ఎ. రహీం శ్రీ నవాజ్ ఖాన్. (ఎ. యన్. యస్.)

నగరంలో కుంభవృష్టి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జూలై 15

జంట నగరాలలో నేటి సాయంత్రం ఎడతెరిపి లేకుండా కురిసిన కుంభవర్షం గత రాత్రి ఉక్కపోతతో బాధపడ్డ పౌరులకు హాయి గొల్పింది.

పాయంత్రం 4-15 నుంచి 5-15 వరకు 19 5 మిల్లి మీటర్ల వర్షం పడినట్టు లేగంపేట వాతావరణ కార్యాలయం ద్వారా తెలుస్తున్నది. వర్షానికి ముందు గంటకు 44 కిలో మీటర్ల వేగంతో హోరుమని గాలి వీచింది.

ఉష్ణోగ్రతలో సుమారు ఆరు డిగ్రీలు తగ్గి. పాయంత్రం 5-30 గంటలవ్వడం 24 2 డిగ్రీలు (సెంటిగ్రేడ్) నూచించింది.

వానవల్ల పలుతావులలో జీవితం కాస్తుమారైంది. హైదరాబాదులో ఎక్కడ చూసినా పొంగి పొరలుతున్న కాలువలు. అడ్డుపడ్డ మురుగుకాలువలు గండ్లు పడ్డ రోడ్లు కనిపించాయి. ఆర్.టి. సి. బస్సులు, లారీలు మోటారుకార్లు కాలేటినడక సాగించారాయి. పాయంత్రం 4-30 గంటలకే బస్సులు. కార్లు, యితర శకటాలు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించవలసి వచ్చింది

ఈ వాన బిరీఫ్ వంటకు మంచిదని వ్యవసాయ రాదులు ఆనంద పడుతున్నారు.

క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై సత్వర, కఠిన చర్యలు

కాంగ్రెస్ పార్టీని పటిష్టంచేయడానికి ఏకైకమార్గమని ఢిల్లీ పి. సి. సి. సన్మాన సభలో శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ జూలై 15

క్రమశిక్షణను ఉల్లంఘించిన వారికి సత్వర కఠిన చర్యలు గైకొనటమే కాంగ్రెస్ పార్టీని అవరిభిచిన ఈ చెడుగును అమూలాగ్రం నిర్మూలించటానికి ఏకైకమార్గమని ఎ ఐ సి. సి అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య నేడిక్కడ ప్రకటించారు.

క్రమ శిక్షణకు విరుద్ధంగా వర్తించే సభ్యులు అత్యధిక సంఖ్యలో ఉన్నవానికంటే క్రమ శిక్షణాయుతులై వారు కొలది మంది ఉండటమే సంస్థకు శ్రేయస్కరమని శ్రీ సంజీవయ్య అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన తనను సన్మానించే నిమిత్తం ఢిల్లీ పి. సి. సి. ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య పై విధంగా అన్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉప్పు, పారిశ్రమల మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం రైల్వేల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ విద్యుచ్ఛక్తి జగజీవన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ శ్రీమతి ఇందిరా గాంధీ ఈ సభకుహాజరైన వారిలో ముఖ్యులు

కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలో ప్రథమ పర్యాయంగా బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌కు ప్రజానీకంతో సన్నిహిత సంబంధం అంతరించిందని శ్రీ సంజీవయ్య అన్నారు. ఇది చాలా పెద్ద లోపమని దేశమంతటా స్థానిక కాంగ్రెసు కమిటీలు కార్మికులు యజమానులు, విద్యార్థులు రైతుల వంటి సాంఘిక వృత్తి వర్గాలకు రాజకీయ మహాసభలను ఏర్పాటు చేసి పార్టీ విధానాలను వివరవలసిన అవసరం ఉన్నదని శ్రీ సంజీవయ్య సూచించారు.

నిరుద్యోగులైన యువకులను పార్టీ కార్యకర్తలుగా చేర్చుకోవటం ద్వారా కూడా కాంగ్రెసును పటిష్టం చేయవచ్చని ఆయన సూచించారు. వారి పోషణకు మనం బాధ్యత వహించవలసి ఉంటుందికాని యువకులను సంస్థలో ఆకర్షించటానికి ఇదే ఏకైక మార్గం" అని ఆయన అన్నారు.

కులమత తత్వాల నిర్మూలనకై శ్రీ కృషి సల్పవలసిందిగా ఆయన కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి పదవులైన సభ్యుడుగా రాష్ట్రమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య చేసిన మహత్తర సేవను ప్రధానిస్తూ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక కావటంతో ఆయన కార్యక్షేత్రం రాష్ట్రపరిమితినుంచి దేశవ్యాప్తంగా విస్తృతమైనదని శ్రీ శాస్త్రి అన్నారు

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ భారత సమాజంలో నిస్సహాయవర్గాలకుతోడుగా ఉంటూనే వచ్చిందని ఈ ఆదర్శాన్ని పాటించటంద్వారా సాంప్రదాయకమైన స్వభావాన్ని పార్టి నిలుపుకోగలదని శ్రీ శాస్త్రి అన్నారున్నారు.

భారతీయ సమాజంలోని అత్యంత దళితవర్గానికి చెందిన శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ అధ్యక్షుడుగా కావటం దేశంలో ప్రశాంతం అవిచ్ఛిన్నమౌతున్న సాంఘిక విప్లవానికి చిహ్నమని శ్రీ శాస్త్రి అన్నారు

నేటి కష్టదశలో సుసంఘటితలు కావలసిందిగా ప్రజలకు శ్రీ శాస్త్రి ఉద్బోధించారు.

దేశంలో మత తత్వశక్తుల విజృంభణను ప్రస్తావిస్తూ నేడే పార్టీ కూడా అరకంగా అభివర్ణితం కావటానికి సమ్మతించటం లేదని, జనసంఘం హిందూ మహాసభ వంటివా సంస్థలు కూడా జాతీ వాదవాదులుగానే చెప్పుకొంటున్నాయనీ ఆయన అన్నారు

జాతీయ వాదమనే పేరుతో మతోన్మాదాన్ని వ్యాప్తి చేయటం తగదని అని ఆయన అన్నారు. అటువాటి తేయవలుచుకొన్న దేదో బాహాటంగా చేయాలనీ కానీ జాతీయ భావల ముసుగు జాటును దుర్వినియోగపరచరాదనీ శ్రీ శాస్త్రి అన్నారు. (యు.ఎన్.ఐ.)

దేవయ్యా...

వంద్రిడిలోకి పక్కల్ని, రోలిన్ వంతులున్నాయి గాని ! వక్కంలో వాళ్ల పక్కని వంపింపే వాళ్ల లేదుకదా, దాన్ని తగలెయ్యా!

బ్రిటన్‌లో ఇండియా వాణిజ్య సౌకర్యాలు

ప్రస్తుత విధానాన్నే మరికొంతకాలం కొనసాగించడానికియత్నిస్తున్నట్టుమొరార్జీ ప్రకటన

బాన్ జూలై 15

బ్రిటన్‌లో ఇండియాకు ప్రస్తుతం ఉన్న వాణిజ్య సౌకర్యాలను తాత్కాలికంగా ఆరు లేక ఏడు సంవత్సరాలు కొనసాగేలా తాను ప్రయత్నిస్తున్నట్టు భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ తాత్కాలిక ఏర్పాట్ల అనంతరం ప్రత్యేక వాణిజ్య సౌకర్యాలను ఒకే సారిగా క్రమ క్రమంగా రద్దు చేయటానికి వీలుకల్పించే దీర్ఘకాలిక ఒప్పందానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని శ్రీ దేశాయ్ 'హెరాల్డ్ స్టాట్' అనే వాణిజ్యపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. యూరప్ ఉమ్మడి మార్కెట్‌తో ఇండియా సంబంధం పెట్టుకోవాలనే సూచనను సరాకరించారు

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంవల్ల కలిగే ఫలితాలపై పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రి ప్రొఫెసర్ లుడ్విగ్ ఎర్హార్డ్ లేదు ప్రముఖ బ్యాంకర్లతో చర్చలనంతరం శ్రీ దేశాయ్ నేడు మెయిలీలో వివిధ ప్రదేశాలను దర్శించటంలో గడిపారు.

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు విదేశాంగ మంత్రితో చర్చలు జరిపే నిమిత్తం రేపాయన ఇక్కడికి తిరిగివస్తారు.

[రాయిటర్]

నేడే అసెంబ్లీలో రెవిన్యూపద్దుల ప్రతిపాదన

హైదరాబాదు. జూలై 15

రెవిన్యూపరిపాలన, జిల్లాపరిపాలన, జమీందార్లరు నష్టపరిహారం మొదలగు పద్దులకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి రేపు అసెంబ్లీలో ప్రవేశ పెడతారు.

సమావేశం ఉదయం 8-30 గంటలకు ప్రారంభమౌతుంది.

(ఎ. యన్. యస్.)

చర్చిల్ ఆరోగ్య పరిస్థితి

సవ్యంగాఉన్నట్టు వైద్యుని ప్రకటన

లండన్, జూలై 15

తొడలో ఎముక విరిగినందువల్ల కలిగిన గాయంనుంచి కోలుకోవానికి సర్ విన్‌స్టన్ చర్చిల్ హోరాహోరీగా పోరాడు తున్నారని ఆయన స్వంత వైద్యుడు నేటిరాత్రి ప్రకటించారు.

మిడిలెక్స్ ఆస్పత్రిలో 87 వృద్ధుడు రోగిని పావుగంట సేపు పరీక్షించిన అనంతరం, "అంతా సవ్యంగావున్నా" దని లార్డ్ మొరాన్ చెప్పారు.

"చర్చిల్ పరిస్థితి నిన్నటివలెఉన్నా" దని ఆయన పేర్కొన్నారు. [ఎ.పి.]

నందిహిల్స్‌కు నెహ్రూ చేరిక

బెంగుళూర్, జూలై 16

రెండురోజులపాటు ఉండే నిమిత్తం ప్రధానినెహ్రూ నేడు నందిహిల్స్‌కు వచ్చారు.

పంచాయితీరాజ్య పరిషత్ సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధానినెహ్రూ ఇక్కడికి 35మైళ్ళ దూరానఉన్న నందిహిల్స్‌కు కారులో వెళ్ళారు. ఈనెల 17వ తేదీ సాయంత్రం బెంగుళూరు నగర కార్పొరేషన్ ప్రధానినెహ్రూ పౌరసన్మానం జరుపుతుంది. ఆయన గౌరవార్థం నగర మేయర్ అదేరోజున విందుచేస్తారు.

ఆరోజూరాత్రి నగరంలో గడిపి మరునటి ఉదయం హైదరాబాద్‌కు వెడతారు. (పి టి ఐ.)

తాజావార్తలు

ఆల్జీర్స్ జూలై 15

అల్జీరియా ప్రధాని బెన్ ఖెద్దా, ఉప ప్రధాని బెన్ బెల్లాల మధ్య ఉత్పన్నమైన వివాదాన్ని పరిష్కరించే నిమిత్తం సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి చేసిన యత్నాలు విఫలమైనట్టు తెలుస్తున్నది. (ఎ పి)

బెంగుళూరు జూలై 15

పాలక మండల ఎన్నికల అనంతరం గోవా డయ్యూ డామన్‌లలో లోక్ సభకు ఎన్నికలు జరుగుతాయని గోవా జాతీయ కాంగ్రెసుకు ఫిర్యాదుచేయనే నేడిక్కడ తెలిపారు. (పి.టి ఐ.)

సహకార సంస్థల సమగ్ర బిల్లు

23 న అసెంబ్లీలో ప్రతిపాదన

హైదరాబాదు జూలై 15

సహకార శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యీనెల 23 వ తేదీ అసెంబ్లీ సమావేశంలో సహకార సంస్థల సమగ్ర బిల్లును ప్రతిపాదిస్తారు.

శ్రీ స్వరణ్ సింగ్ నేడే భోపాల్ పయనం

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై ఈ నెల 19 కల్లా నివేదిక సమర్పించే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 15

మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితిపై పరిశీలన జరిపే నిమిత్తం కేంద్ర విద్యా మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ రేపు భోపాల్ వెళ్ళనున్నారు.

డాక్టర్ బి. రామకృష్ణారావు నివేదికపై పరిశీలన జరిపే నిమిత్తం కాంగ్రెస్ హైకమాండ్ నియమించిన ఏడుగురు సభ్యుల క్రమశిక్షణా ఉపసంఘం అభ్యర్థనపై భోపాల్ వెళుతున్న శ్రీ స్వరణ్ సింగ్ రెండురోజులపాటు అక్కడ ఉండవచ్చు

ఈ నెల 19 వ తేదీకల్లా శ్రీ స్వరణ్ సింగ్ తన నివేదికను సమర్పిస్తారు

ఈ నివేదిక ఆధారంగా డాక్టర్ రామకృష్ణారావు నివేదికపై ఉపసంఘం తుదినిర్ణయం గైకొంటున్నది.

రెండు వారాలక్రితం ఇక్కడ జరిగిన సమావేశంలో నేడే డాక్టరు రామకృష్ణారావు నివేదికను ఉపసంఘం పరిశీలించింది. డాక్టరు రావు నివేదికలో పేర్కొన్న అభిప్రాయాలపై సంజాయిషీ యివ్వడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేశీలహరికి ఈ సమావేశంలోనే మరో అవకాశాన్ని కల్పించారు.

గాల్వాన్ గస్తీస్థావరం పరిస్థితి:

మరికొంత దూరం చైనా సైనికుల తిరోగమనం

న్యూఢిల్లీ జూలై 15

గాల్వాన్ లోయలోని భారత గస్తీ స్థావరాన్ని ముట్టడించి నిన్నటిరోజున 200 గజాలు వెనుకకుజవేసిన చైనా సైనికులు నేడు మరికొంతదూరం తిరోగమించినట్టు కేంద్రప్రభుత్వ అధికార ప్రతినిధి ప్రకటించారు.

చైనా సైనికులు నేడు ఎంతదూరం వెనుకంజ వేసారు ఇదమిద్ధమని పేర్కొనటానికి అధికారప్రతినిధి నిరాకరించారు చైనా సైనికులు నేడు మరికొంతదూరం వెనుకంజ వేయటంతో గస్తీస్థావరం పరిస్థితి కరికొంత మెరుగైనది

ఎన్నో రెట్టు అధికసంఖ్యలో చైనా సైనికులది ఆవృతమైన భారతగస్తీ స్థావరానికి అదనపు బలాలను లేక పరిపాలనను అందజేసినదీ లేనిదీ లేక ఈ రకమైన చర్య జరగనున్నది లేనిదీ కూడా తెలియటంలేదు ఇవి సైనిక కార్యకలాపాలకు సంబంధించిన విషయాలని చర్చించ వీలులేదని అధికారవర్గాలవారు పేర్కొంటున్నారు. పి టి ఐ., యు ఎన్. ఐ

నెహ్రూ హర్షం

టుమ్‌కూర్ (మైసూర్) జూలై 15

గాల్వాన్ లోయలో భారత గస్తీ కేంద్రాన్ని చుట్టుముటిన చైనా సైన్యాలు వెనుకకు తగ్గటం తనకు ఆనందంగా ఉందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పేర్కొన్నారు.

"వారు పూర్తిగా వెళ్ళిపోతారని నేను విశ్వసిస్తున్నాను" అని కూడా ప్రధాన మంత్రి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

చైనాతో సరిహద్దు విషయం కాజా పరిస్థితిపై వ్యాఖ్యానించవలసిన దేమైన ఉన్నదా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా హిమాలయ ఉన్నత శిఖరాలలోని సరిహద్దు స్థావరాలలో అన్నిటికన్న ముందు ధైర్యసాహసాలు దృఢ నిశ్చయం కలవారు మాత్రమే ఉండగలరని కూడా నెహ్రూ అన్నారు. వాస్తవంగా వారు చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది. ఆధైర్య సాహసాలు భారత సైన్యం యిప్పుడు ప్రదర్శించింది.

మరొక విధంగా ఏ రకంగానైనా ఎవరితో కూడా ఘర్షణ కాలువల పొట్లాట పెంచుకోవటం మన అభిమతం కాదు. అంతమాత్రం చేత విదేశీయులు మనని పత్తటం సహించం అందువలన గస్తీ కేంద్రాలవద్ద మన ఆదేశాలకు కట్టుబడి మనవాళ్ళు అక్కడ ఘట్టిగా నిలిచివున్నారు.

చైనావాళ్ళు వెనుకకు తగ్గటంనాకు చాలా సంతోషంగా ఉంది "వారికి పూర్తిగా వెళ్ళిపోతారని నేను విశ్వసిస్తాను" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. (పి టి.ఐ.)

"మాతృభూమి సేవే అత్యుత్తమ మతం"

టుంకూరు పౌరసన్మాన సభలో నెహ్రూ అభిభాషణ

టుంకూర్ జూలై 15

మాతృ భూమికి సేవచేసే ధర్మాన్ని అనుసరించండని ప్రధాని శ్రీ నెహ్రూ భారత ప్రజలకు తమ సందేశాన్నిచ్చారు.

ధర్మాలన్నిటిలోకి మాతృభూమికి చేసే సేవ గొప్పధర్మమని ఈదర్శాన్ని మనం అనుసరిస్తే అన్నిధర్మాలూ మనకు తోడ్పడతాయని అన్నారు శ్రీ నెహ్రూ

అర్యన్ ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన చేసిన ఒక పాలిటెక్నిక్‌కు పారంభోత్సవం చేయడంతోపాటు పట్టణ పురపాలక సంఘం సమర్పించిన సన్మానపత్రానికి సమాధానం చెప్పుతూ ప్రధాని శ్రీ నెహ్రూపై విధంగా ప్రకటించారు.

అదే సమయంలో హిందీ పట్టాలను కూడా ఆయన ప్రదానం చేశారు.

శ్రీ నెహ్రూ ఇంకా క్రింది విధంగా ప్రసంగించారు.

భారత దేశంలో హిందూ, ముస్లిం క్రైస్తవ బుద్ధ ఇంకా తదితర గొప్ప మతాలు ప్రశస్తమై వున్నాయి. ఇవన్నీ భారతీయ మతాలే ఇవన్నీ పరస్పరం ఆదరాభిమానాలు కలిగి వుండాలి.

ప్రజల్ని ఒక రాటి మీదకు తెచ్చి అందరినీ సంఘటిత పరచగలిగేట్టయితే మతం మంచిదే. కాని ప్రజల్లో చీలికలు తెచ్చి ఒకరిపైన ఒకరికి ద్వేషభావాన్ని రగుల్కొలిపి తేమతం మంచిదనిపించుకోదు.

కాబట్టి భారత దేశాన్ని బలహీనపరచిన మతదుష్ప్రభావాలనుంచి భారతీయులు విముక్తులు కావాలి

భారత దేశం అభివృద్ధి చెందితే భారతీయులంతా అభివృద్ధి చెందుతారు ఉమ్మడిగా దేశం అభివృద్ధి చెందినట్టయితే దేశ వాసులంతా బాగుపడవలసి వస్తుంది స్వరాష్ట్రాన్ని గురించి స్వజాతిని గురించి స్వీయ సంస్కృతిని కులాన్ని గురించి ప్రజలు ఆలోచించడం కావ్యంకాదు. సమైక్య భారత జాతినిగురించి భారతదేశాన్ని గురించి మాత్రమే అంతా ఆలోచించాలి. మనమంతా ఏకైక భారత కుటుంబ సభ్యులమన్న భావాన్ని విస్మరించకూడదు.

టుంకూర్ ప్రజలు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌ను పార్లమెంటుకు ఎన్నుకొని తమ ఔదార్యాన్ని దేశసమైక్యతా భావాన్ని ప్రదర్శించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను.

ఔత్తరాహుడైన ఒక వ్యక్తిని జాతీయత్వులు ఎన్నుకోవడం ఇదే మొదటి సారి.

ఉత్తర దక్షిణ ప్రాంతాలలో ఇలాంటి ఎన్నికలు ఎక్కువగా జరుగడం జాతీయ సమైక్యతా దృష్టితో ప్రయోజనకరం కాగలదు.

మనం అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్న నేటి తరుణంలో మన మంతా ప్రధానంగా గుర్తుంచుకోవలసింది దేశ సమైక్యతకు దోహదం దనేది. జాతీయ భావ సమైక్యత అన్న విషయం ఉత్తరం లోనూ దక్షిణ లో వున్నా మన మంతా ఒకే దేశానికి చెందిన వాళ్ళ ఇదే మన పూర్వీకుల నుంచి మనకు సంక్రమించిన వారసత్వం.

టెల్‌స్టార్ ఉపగ్రహ విశేషాలు

అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా మాటలు వైర్‌లెస్ టెలివిజన్ ప్రసారాలను రిలే చేయగల ఒక వార్తా ప్రసారాల ఉపగ్రహాన్ని ప్రయోగించటం ద్వారా అమెరికా అంతరిక్ష రంగంలో నూతన విజయాన్ని సాధించింది.

టెల్‌స్టార్ అనే ఈ నూతన ఉపగ్రహం ప్రపంచంలో తెల్లా ప్రప్రథమ వాణిజ్య ఉపగ్రహం దీన్ని అమెరికన్ టెలిఫోన్, టెలిగ్రాఫ్ కంపెనీ తయారు చేసింది మంగళవారంనాడు కూర్చోవడానికి కక్ష్యలోకి దీన్ని ప్రయోగించటానికి అయిన ఖర్చును అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ కంపెనీ అమెరికా ప్రభుత్వానికి చెల్లించింది. దూర ప్రాంతాలకు సంకేతాలను ప్రసారం చేసే నిమిత్తం అమెరికా ప్రయోగించి ఉన్న హేవిన్ ఎతో ఉపగ్రహ వలె కాక, టెల్‌స్టార్ పర్యింగ్ ఉపగ్రహం ఇందులో ఒక సూక్ష్మ కమ్యూనికేషన్ల రిసీవరు. ఒక యాంప్లిఫయిర్, ఒక పుష్ ప్రసార పరికరం ఉన్నవి ఇది అంతరిక్షంలో బ్రాడ్-బ్రాండ్ మైక్రోవేవ్ కమ్యూనికేషన్లను పరీక్షిస్తుంది, ఇంకా రేడియేషన్ ఉల్కాపాత ప్రభావాలు, భూతల కేంద్ర పరుపాలనాలను కూడా పరీక్షిస్తుంది.

ఇది అల్యూమినమ్, మెగ్నీషియమ్‌తో తయారు చేయబడిన గుండ్రని రేకుల ఉపగ్రహం. ఇందులో 3600 సోలార్ బ్యాటరీలు ఉన్నవి. ఈ బ్యాటరీలు సూర్యుడినుండి శక్తిని పేకరించి 19 నికెల్ కాడియమ్ బ్యాటరీ సెల్సులో నిలువ చేస్తవి. ఈ ఉపగ్రహం వ్యాసం 34 అంగుళాలు బరువు 170 పౌన్లు. టెల్‌స్టార్ 157 8 నిమిషాల కొకటి భూప్రదక్షిణ చేస్తున్నది. 3502-598 మైళ్ళ వలయపు కక్ష్యలో ఇది పరిభ్రమిస్తున్నది. ఇది భూ మధ్యరేఖకి 44.7 డిగ్రీల కోణంలో తిరుగుతున్నది. భూమికి దగ్గరగా వచ్చినప్పుడు గంటకి 18,880 మైళ్ళ వేగంతోను దూరంగా వెళ్ళినప్పుడు 11,220 మైళ్ళ వేగంతోను ఇది వయిస్తున్నది.

ఈ ఉపగ్రహం నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) కోసం డల్లాస్ ఎర్ క్రాఫ్ట్ కంపెనీ నిర్మించిన డెల్టా రాకెట్‌తో ప్రయోగించబడింది.

ప్రయోగాత్మక వగైరా ఖర్చులకు కాను అమెరికన్ టెలిఫోను టెలిగ్రాఫ్ కంపెనీ నాసాకి 80 లక్షల డాలర్లు చెల్లిస్తుంది.

ప్రయోగాత్మక వార్తా ప్రసారాల ఉపగ్రహాలను పరీక్షించే ఒక సహకార కార్యక్రమాన్ని నాసా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ కమ్యూనికేషన్ సంస్థలు నిర్వహిస్తున్నవి

అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ కంపెనీ టెల్‌స్టార్‌కి సంకేతాలు పంపుతుంది బ్రిటిష్ పోస్ట్ ఆఫీస్ జర్మనీ పోస్టల్ ఇటలీలోని రిసీవింగ్ కేంద్రాలు స్వచ్ఛంద పాల్గొనడానికై ఈ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నవి. అండోవర్ [మేన్] లోను ఇంగ్లండ్, ఫ్రాన్స్ ఇటలీలలోను భూతల కేంద్రాలు ఈ టెలిస్టార్ ట్రాన్స్ అట్లాంటిక్ ప్రయోగాలకు వినియోగించబడుతవి

బ్రిటన్ అప్పుడే నైరుతి ఇంగ్లండులోని గూన్‌హిల్ దగ్గర ఒక రిసీవింగ్ కేంద్రం నిర్మించింది ఈ కేంద్రంలో బ్రిటిషు అమెరికన్ యురోపియన్ ప్రసారాల ప్రచారం టెలివిజన్ ఫోటో చిత్రాలు ప్రసారం చేయటానికి రిసివ్ కేసుకోటానికి సదుపాయాలు అమర్చబడినవి ఇంకా టెలిఫోన్, సమాచార కమ్యూనికేషన్లకు కూడా ఇందులో సౌకర్యాలు ఉన్నవి

బ్రిటనీ ద్వీపకల్పంపై పూర్లమర్-బోడు దగ్గర ఫ్రాన్సు ఒక కేంద్రం నిర్మించింది ఇది అండోవర్ (మేన్ హాట్టన్) లో అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫ్ కంపెనీ నిర్మించిన కేంద్రం వంటిదే.

ఇటలీలో టెలిస్పాజియో అనే కంపెనీ రోమ్‌కి ఈశాన్యంగా 50 మైళ్ల దూరంలో ఫ్యూసినో దగ్గర ఒక పెద్ద కేంద్రాన్ని నిర్మించబోతున్నది. ప్రస్తుతానికి ఇతర కేంద్రాల సహాయంతో మాటల సంకేతాలను మాత్రమే అందుకొనే ఏర్పాటు జరిగినవి.

జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ తపాలా శాఖవారు (దూరశ్రవణ బుండెస్ పోస్ట్) మ్యూనిచ్ దగ్గర రెయిన్ స్టింగ్ లో-అండోవర్ ప్రూఫర్-బోడు తరహాలో ఒక కొత్త బ్రాడ్ బాండ్ కేంద్రం నిర్మిస్తున్నారు.

కాలి టెల్‌స్టార్ ప్రసార ప్రదర్శనం అయిదవ ప్రదక్షిణలో-జరుగుతుంది. ఈ ఉపగ్రహం భూ ప్రదక్షిణలో పేర్కొనదగిన సమాచారాన్ని పరిశీలించటానికి దానికి మరింత అచ్చితమైన భూతల కేంద్ర సౌకర్యాలను ఏర్పాటు చేయటానికి ఇది జరుగుతుంది. తరువాత వారాలు ప్రదక్షిణలలో అమెరికాలోని భూతల కేంద్రాల మధ్య దూర ప్రాంతాల వార్తా ప్రసారాల ప్రయోగం జరుగుతుంది. వీటిలో దూర ప్రాంతాల మధ్య టెలిఫోను సంభాషణ చేయటం విడియో టేప్ కొత్తగా తీసిన వార్తా చిత్రాల ఫానిమైల్ ప్రసారాలు రెండు కేంద్రాల మధ్య సమాచారాన్ని అతి వేగంగా రెండు చేయటం వగైరా ఉంటవి.

అమెరికన్ టెలివిజన్ కేంద్రాలు తయారు చేసిన ట్రాన్స్ అట్లాంటిక్ ప్రయోగం-దేశంలో ప్రయోగాలు ఖండాంతరాలలో సాంకేతిక పరీక్షలు విజయవంతంగా జరిగిన తర్వాత-చేయబడుతుంది.

ఈ ఉపగ్రహం ద్వారా జరిగే ఇతర అంతర్జాతీయ పరీక్షలలో అమెరికా ప్రజా కార్యక్రమం పరంగా-20 అమెరికన్ నగరాల-20యూరోపియన్ నగరాల మధ్య సంభాషణల కార్యక్రమం ఒకటి.

శ్రీ సంపత్కుమార 'ఛందోవికాసము'

జూలై 17న గ్రంథావిష్కరణ సభ

హైదరాబాదు జూలై 15

శ్రీ సంపత్కుమారాచార్యులు రచించిన 'ఛందోవికాసము' గ్రంథాన్ని ఈనెల 17వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తు భవనంలో డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు ఆవిష్కరిస్తారు.

కులపతి సమితి నిర్వహిస్తున్న ఈ సమావేశంలో శ్రీయుతులు పండితులు సదాశివరావు, అబ్బూరి రామకృష్ణరావు, ఆచార్య శ్రీ ఖండవల్లి, లక్షీరంజనం ప్రసంగిస్తారు.

ఈ కార్యక్రమం కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతుంది. (స్వ వి.)

కారు ప్రమాదంలో నలుగురు సైనికుల మృతి:

సిల్చార్‌లో అమర్ నగర్ సమీపాన దుస్సంఘటన

సిల్చార్ జూలై 15

అమర్ నగర్ సమీపాన ఇక్కడికి దాదాపు 30 మైళ్ళ దూరాన మొన్న జరిగిన కారు ప్రమాదంలో నలుగురు సైనికులు అక్కడికక్కడే మరణించారని మరొక నలుగురు గాయపడినారని ఇక్కడికి చేరిన సమాచారం వలన తెలుస్తున్నది.

సైనిక వాహనం నడుపుతున్న ఒక డ్రైవర్, వాహనంగ్ మండి అమర్ నగర్ వచ్చే మార్గంలో ఒక మూల తిరుగుడు వద్ద బండిని హద్దులో పెట్టలేకపోవటం చేత అది రోడ్డు ప్రక్కన ఉన్న 8 వందల అడుగులలోతు లోయలో బోల్తా పడటం వలన ఈ దుస్సంఘటన జరిగినదని తెలుస్తున్నది.

చనిపోయిన నలుగురి మృతదేహాలకు నిన్న యిక్కడ సర్వసైనిక లాంఛనాలతో అంత్య క్రియలు జరిగాయి.

(పి. టి. ఐ)

ఉమ్మడి మార్కెట్‌లో ఆస్ట్రియా చేరిక సమస్య

కృశ్చేవ్ బెదరించిన వారలు నిజంకావని ఛాన్సెలర్ గోర్బాష్ ఖండన

మాస్కో జూలై 15

ఉమ్మడి మార్కెట్‌లో చేరినట్లయితే రష్యన్ సైన్యాలు ఆస్ట్రియాలో ప్రవేశించగలవని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఆస్ట్రియా అధ్యక్షుడు డాక్టర్ ఆల్బన్స్ గోర్బాష్‌కు చెప్పినట్లు ఇక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ టెలిఫోన్ తేదీన గోర్బాష్ యిక్కడ తన వర్యటనను పూర్తి చేసుకొనే వరకు సోవియట్ ... కుడు ఈ విషయాన్ని రెండు సార్లు పేర్కొన్నారని ఈ వర్గాలు తెలుపుతున్నది. వ్యాఖ్యానించడానికి ఆస్ట్రియా వర్గాలు అందుబాటులో లేనప్పటికి తను ఉమ్మడి మార్కెట్‌లో చేర సంకల్పించడం లేదని ఆస్ట్రియా పదే పదే పేర్కొన్నది.

ఉమ్మడి మార్కెట్‌లో చేరితే రష్యా సైన్యాలు ఆస్ట్రియాలో ప్రవేశించగలవని కృశ్చేవ్ తనతో చెప్పారనటం "పూర్తిగా అర్థరహిత"మైన విషయమని ఆస్ట్రియా అధ్యక్షుడు తెలియజేశారు.

రాయిటర్ ప్రతినిధితో టెలిఫోన్‌లో మాటాడుతూ ఈ సమాచారంలో ఒక్క మాటైనా వాస్తవమయినదికాదని ఆస్ట్రియా అధ్యక్షుడు తెలియజేశాడు ఆస్ట్రియా పరిస్థితిని కృశ్చేవ్ పూర్తిగా అర్థం చేసుకున్నారని కూడా ఈయన తెలిపారు. (రాయిటర్)

మిస్ యూనివర్స్‌గా అర్జెంటీనా యువతి ఎన్నిక

మియామీబీచ్ ఫ్లారిడా జూలై 15

అర్జెంటీనా యువతి మిస్. సోర్మా బ్రాట్జ్ సోలాన్ సౌందర్య పోటీలో (ప్రపంచ సుందరి) "మిస్. యునివర్స్"గా గతరాత్రి ఎన్నుకొనబడింది.

అంతర్జాతీయ సౌందర్య రాణిగా ఎన్నికైన ఈ యువతి చిత్రకారులకు అవసరమైన చిత్రాలు గీసుకొనటానికి నమూనాగా ఉండటమే తన అభిలాష యని ప్రకటించింది.

51 దేశాలు కలిసి ఎన్నిక చేసిన ఈ జగదేక సుందరి ప్రక్కనే మిస్. ఐస్‌లాండ్ మూడవ స్థానంలో మిస్. ఫిన్‌లాండ్ నాల్గవస్థానంలో మిస్. బ్రెజిల్ ఐదవస్థానంలో మిస్. బెల్జియం ఆరవస్థానంలో ఉండగా తన అపజయాన్ని అలంకరించిన ఈ యువతి వ్యాయామ రేఖల తీర్పు తనకు అశ్చర్యాన్ని కలిగించినట్టు తెలిపింది.

లోపస్ ఏంజిల్స్‌లోఉన్న తని తల్లికి అక్కడేఉన్న తన "బాయ్ ఫ్రెండ్" కు ఈ వర్తమానాన్ని వెంటనే తెలియపరచుకొన్నట్టు ఆమె పేర్కొన్నది ఇటాలియన్ వర్తకుడైన తన "బాయ్ ఫ్రెండ్" పేరు బయట పెట్టటానికి ఆమె నిరాకరించింది

బహుమానంగా లభించే 50 వేల డాలరు సమిగెయదల్చుకొన్నారని ప్రశ్నించగా ఆ విషయమే తనకు తెలియదని పేర్కొంటూ వాకు డబ్బు కూడా దొరుకుతుందో అని సంబ్రమాశ్చర్యాలతో ఆ మె వ్యయోరం వలకపోస్తూ ప్రశ్నించింది. (ఏ పి.)

సాంకేతిక నిపుణులకు బ్రిటన్‌లో ప్రోత్సాహం

లండన్, జూలై 15

విదేశాలకు నిపుణులు చాలా అవసరం అనే సంగతిని బ్రిటన్‌లోని వివిధ వృత్తుల వారికి విశదంచేసి వారి సహకారమును సంచరించేందుకు ఒక కరపత్రమును ప్రచురించినది. బ్రిటిష్ ప్రభుత్వ సాంకేతిక సహకార శాఖ.

విదేశాలలో పని చేయడానికి తగినంత మంది నిపుణులను సంతరించడానికి వీలుగా వృత్తి సంఘాలూ విశ్వవిద్యాలయాలూ, జాతీయం చేసిన పరిశ్రమలూ వాణిజ్య సంస్థలవంటి వారికి సహకారంతో సన్నిహితంగా పనిచేస్తున్నది. సాంకేతిక సహకారం శాఖ.

కొన్ని దేశాలకు ఇటీవల స్వాతంత్ర్యం లభించడంతో ఆయా దేశాలలోని ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పద్ధతి మారినది. పిఛగను లభించే జాయపు పద్ధతి పోయి కాంట్రాక్టు పద్ధతి వచ్చినది

పౌనికులు చాలినంత మంది తయారయ్యే వరకూ విదేశీ నిపుణులు కేంద్రాక్టు పద్ధతిలో అవసరమవుతారు.

చాలా సంవత్సరాల కిందటనే స్వాతంత్ర్యం లభించిన దేశాలుకూడా కొన్ని విభాగాలను గురించి సలహాలు చెప్పేందుకు అనుభవజ్ఞులైన నిపుణులను పంపిచ వలసిందిగా బ్రిటన్‌ను కోరుతూంటాయి.

ప్రోత్సాహం

అది శాశ్వతమైన ఉద్యోగాలు కదా! అర్హతలున్న వారిని సరిగినంత మందిని సంతరించి పంపించాలంటే కొన్ని ఆకర్షణలను చూపించాలి. ఒక ఉదాహరణ. బ్రిటన్ లో మీరు చేస్తున్న ఉద్యోగం మామూలుది విదేశాలలో ఉద్యోగాలకు వెళ్ళడం వల్ల వారు డబ్బు నష్టపోకుండా చూడడం అవసరం అటువంటి నష్టం రాకుండా నివారించడానికి బ్రిటిష్ అధికారులను నియమించే విదేశీ ప్రభుత్వాలకు ధన సహాయం ఇస్తున్నది బ్రిటిష్ ప్రభుత్వము-మరొక సౌకర్యము- ప్రత్యేకాలిక ఉద్యోగాలను సంపాదించేందుకు యత్నించుతోంది. సాంకేతిక సహకారశాఖ కొంతకాలానికి కాని బ్రిటన్‌లో ఉద్యోగాలకు మొదట నియమించి, ఆ తరువాత విదేశాలలో ఉద్యోగాలకు పంపిస్తారు. ఆయా ఉద్యోగాలు అయిన తరువాత మళ్ళీ బ్రిటన్‌లో ఉద్యోగాలు చూపిస్తున్నారు ఉపాధ్యాయులు విశ్వవిద్యాలయ అధ్యాపకుల విషయంలో ఇటువంటి ఏర్పాటు జరుగుతున్నవి.

యువక సేవకులు:— విదేశాలలో పని చేసేట్టుగా స్వచ్ఛంద సేవకులను ప్రోత్సహించడం చాలామంచి పద్ధతి విశ్వవిద్యాలయాలో, గ్రామర్ స్కూల్స్, సాంకేతిక కళాశాలలూ, వాణిజ్య పారిశ్రామిక సంస్థలలో శిక్షణ పూర్తి అయిన యువకులకు రెండేసి సంవత్సరాలు విదేశాలలో ఉద్యోగాలను చూపిస్తున్నారు.

అందుకు ఉన్నతాధికార సంఘమును ఒక దానిని సాంకేతిక సహకార శాఖ ఏర్పాటు చేసినది స్వదేశంలో ఏదో ఒక ఉద్యోగంలో నిరవధి ముందు తమ నైపుణ్యం చాలా అవసరమయ్యే దేశాలలో కొంత కాలం పని చెయ్యడానికి ఇష్టపడే యువకులను నమోదు చేసుకుంటుంది. ఈ సంఘము ఈ రకం పనికి డబ్బుయిస్తున్నది సాంకేతిక సహకార శాఖ ఇప్పటికే చాలా మంది యువకులు ఈ ఏర్పాట్ల ప్రకారం విదేశాలలో పని చేయడానికి వెళ్ళారు.

క్షయవ్యాధి నివారణకు సోవియట్ కృషి

సోవియట్ దేశం కలరా, ప్లేగు క్షయ మళ్ళీ మొదలైన అనేక సమాదకర వ్యాధులను సమూలంగా అంతమొందించింది. కాని మానవజాతి బద్ధ శత్రువయిన క్షయవ్యాధి మాత్రం యింకా సంపూర్ణంగా జయింపబడలేదు. ఇందుకు కారణం యేమిటంటే విప్లవానికి పూర్వం యీ వ్యాధి నివారణకు యేలాంటి కృషి జరుగలేదు. పైగా గత ప్రపంచయుద్ధంవల్ల యేర్పడిన యిబ్బందులు కూడా యీ వ్యాధిని నిర్మూలనం కాకపోవటానికి కారణమయ్యాయి. అయినప్పటికి 1960 కి పూర్వం గడిచిన పదిసంవత్సరాలలో క్షయవ్యాధి కేసుల సంఖ్య సగానికి తగ్గిపోయింది. క్షయ వల్ల మరణాల సంఖ్య కూడా 71.5 శాతం తగ్గిపోయింది.

నివారణ చర్యలు

ప్రజలందరికి పౌష్టికమైన సౌకర్యాలు, ఆరోగ్యం పెంపొందే జేసుకొనే అవకాశాలు ఉండటంవల్ల క్షయవ్యాధి కేసులు చాలావరకు తగ్గిపోయాయని లెనిన్‌గ్రాడ్ పరిశోధనా సంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ అలెగాండర్ సెమినోవ్ తెలియజేస్తున్నాయి. కాని యీ విషయంలో నివారణ టీకాలు కూడా ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. ఉదాహరణకు లెనిన్‌గ్రాడ్‌లో కొత్తగా పుట్టిన పిల్లలందరికీ బి. సి. జి. టీకాలు వేయబడుతున్నాయి. క్షయవ్యాధిఉన్న తల్లికి పుట్టిన బిడ్డను ఆరువారాలపాటు దూరంగా ఉంచి తగు శ్రద్ధ తీసుకొంటారు అటుతర్వాత ఆ శిశువు శరీరం వ్యాధి క్రిములకు తట్టుకొనగల స్థితికివస్తుంది. బాలలకు రెండు సంవత్సరాల్లోపువారు, మళ్ళీ ఆరు యేడు సంవత్సరాలప్పుడూ నివారణ టీకాలు యివ్వబడుతాయి. ముప్పై సంవత్సరాల్లోపలి ఆరోగ్యవంతులందరికి మూడు సంవత్సరాలకొకసారి టీకాలు తీయబడుతాయి

క్షయవ్యాధి పోకిపట్టయితే వెంటనే తెలిసికొనగలిగేందుకు కార్మికులకూ కార్యాలయోద్యోగులకూ ప్రతి రెండు సంవత్సరాలకొకసారి వైద్య పరీక్ష చేయబడుతు టుంది. బాలలకు. విద్యార్థులకూ, హోటళ్ళు మొదలైనవాటిలో పనిచేసేవారికీ, అపాయకరమైన వృత్తుల్లో ఉన్నవారికీ యిటువంటి వైద్య పరీక్ష సంవత్సరానికొకమారు జరుగుతుంది.

చికిత్స

క్షయవ్యాధి పూర్తిగా నిర్మూలింపబడకపోయినా అది యిప్పుడు తగ్గుముఖంలో ఉన్నదనటంలో యేలాంటి సందేహం లేదు,

పూర్వం 'గెలపింగ్' క్షయ కమగొనబడినట్లయితే ఆరోగి ఇక చనిపోవటం తథ్యమని భావింపబడుతుండేది. కాని యిప్పుడు సోవియట్ డాక్టర్లు దానిని కూడా నయం చేయగలుగుతున్నారు. కంఠవాళపు క్షయ కేసులు అసలు ఉండనేఉండటంలేదు. ఎముకల క్షయ 2 శాతానికి తగ్గిపోయింది.

స్ట్రెప్టోమైసిన్, తిబొజైడ్ పి.ఎ.ఎస్, సైక్లోసిరైన్, విటోక్సీయిడ్ మొదలైన మందులు క్షయ వ్యాధి చికిత్సకోసం సోవియట్ దేశంలో విరివిగా ఉపయోగింపబడుతున్నాయి. ఈ మందులు ఖరీదైన వన్నమాట నిజమే కాని సోవలిస్టు దేశాల్లో ప్రజల ఆరోగ్యానికి మించింది మరొకటి లేదు. క్షయ రోగులకు యీ మందులన్నీ ఉచితంగానే యివ్వబడితాయి. క్షయ చికిత్స కోసం దేశమంతటానాసానిటోరియాలు ఉన్నాయి

వ్యాధి పరిహారణకు అనుకూలమైన పరిస్థితులను కల్పించేందుకు క్షయవ్యాధి గ్రస్థులు ఆరోగ్యవంతుల మధ్య యిండ్లు నుండి దూరం చేయబడుతుతాయి

గుండె శస్త్ర చికిత్స

ఫ్రోబోల్వ్ రెటివ్ క్షయకుచికిత్స చేయటం చాలాకష్టమైనవని మందులకు యీ వ్యాధి లొంగదు. పూర్వం డాక్టర్లు యీవ్యాధి సోకి వారికి వారి అవసానదశలలో బాధిమ తగ్గించే పద్ధతులను అవలంభించేవారు. తప్పితే మరేమీ చేయగలిగే పోయేవారు కాని యీ రోజుల్లో గుండె శస్త్ర చికిత్స చేసే డాక్టర్లు వీరి ప్రయోగాలిచే వస్తున్నారు

ఇటీవలనే మాస్కోలో క్షయ వ్యాధి హాస్పటల్‌లో శస్త్ర చికిత్సా విభాగం ఒకటి స్థాపింపబడింది ఈ శాఖలలో రోగులను చికిత్స చేసే డాక్టర్లకు శిక్షణ కూడా యివ్వబడుతుంది. కనీసం 600 మంది శస్త్రచికిత్స డాక్టర్లకు యీ శాఖలో రెండు సంవత్సరాల్లోపల శిక్షణ యివ్వాలని సోవియట్ దేశ ఆరోగ్య శాఖ ఆదేశించింది లెనిన్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ ఇవాన్ కొలెస్నికోవ్ యీ శాఖకు ఆధిపత్యం వహిస్తున్నారు.

సోవియట్ దేశం మానవుని అరిభయంకరమైనశత్రువు క్షయవ్యాధినిర్మూలనకు సమస్త విధాల కృషి చేస్తున్నది.

జూలై 13న సికిందరాబాదులోని హెడ్ పోస్టాఫీసు నూతన భవనానికి-ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం

పశ్చిమ జర్మనీలో ఆసియా, ఆఫ్రికా విద్యార్థులు

జర్మనీనిగూర్చి అపోహలకు స్వస్తి

హెడింబరు, జులై 15

ఆసియా, ఆఫ్రికాలనుండి సాంకేతిక శిక్షణార్థులై వచ్చిన విదేశీ విద్యార్థులు పశ్చిమ జర్మనీ పనోవ్యాయులను కలుసుకుని పరస్పరం అర్థం చేసుకున్నారు సమావేశం చూడముచ్చటగా ఉంది. సామరస్య భావాలతో మెలిగేగు ఇంతకు ముందు ఒకరిని గూర్చి మరియొకరికి అనేక అపోహలుండేటూ ఉండేవి ఒకప్పుడు జర్మనీ విదేశీవిద్యార్థుల మధ్య అభాత మెర్పడింది. ఇంతకి విద్యార్థులంతా యువక వయస్కులు ఉద్రేక పూరితులు భేదాభిప్రాయాల పట్ల ఎంత పట్టించుకోపోయినా ఏదో బాధకరమైన అపోహలుండడం తప్పదం లేదు. హెడింబర్గు అంతరాతీయ సమావేశ కేంద్రం స్వేచ్ఛగా విమర్శించుకోడానికి అనువైన ప్రదేశం.

జర్మన్ సాంఘిక వ్యవస్థలో తాము పనేవి అవశ్యపరవర్తనలనుకుంటున్నారో ఆసియా ఆఫ్రికా విద్యార్థులు తెల్పిరు. జర్మను విద్యార్థులు దేశ ప్రేమలంటే విదేశీ విద్యార్థులనవగించుకుంటున్నారు శిక్షణకై వచ్చిన విదేశీ విద్యార్థులు పశ్చిమ జర్మనీని గూర్చి దురభిప్రాయాల్ని కలిగి యుండడం తోపనే యమని పశ్చిమ జర్మని విద్యార్థులు పేర్కొన్నారు. వచ్చేముందు జర్మనీ సాంఘిక వ్యవస్థను గూర్చి తెలుసుకోరు చివరకు నిస్పృహ చెంది ఏశాంతంలో ఉంటారు. పశ్చిమ జర్మనీని విడచివెళ్ళేటప్పుడు కూడ వారి వెంట ఆదేశాన్ని గూర్చి అపోహలతో వెళ్ళడం మరింత శోచనీయమైన విషయం పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయాల్లో అనుసరించే విద్యావిధానం గురించి కూడ వారు దుష్ప్రచారం చేస్తున్నారు. అదికూడ కూడని పని.

విదేశీ విద్యార్థులు జర్మను విద్యార్థి మల సాంఘిక ప్రవర్తనను చూచి అపార్థం చేసుకుంటున్నారు. జర్మన్ బాలికల నైతిక వర్తనపై అనుమానించి అపోహపడుతున్నారు. వారు బాలురతో కలుపుగోలుగా ఉండడాన్ని విరసిస్తున్నారు. వారిని వేశ్యలని వ్యాఖ్యానిస్తున్నారు. ఇటువంటి వృత్తాంతాలు విదేశీ విద్యార్థుల దృక్పథాని మార్చివేస్తున్నాయి పైగా ఇట్టి అపోహలు జర్మనీ విదేశీ విద్యార్థుల పరస్పర సంబంధాలకు దెబ్బతగులుతుంది. ఇంతకి జర్మనీ విద్యార్థులు శీలవంతులనడానికి నిదర్శనాలు చాల ఉన్నాయి. పైలా పచ్చీసుగా తిరుగుడూ వ్యభిచార వృత్తి చేసుకునే వారికి జర్మనీ విద్యార్థులకు హానిమ శిక్షాంతరం తేడా ఉంది.

పశ్చిమ జర్మనీలో సేడు సుమారు ఇరవై ఐదు వేలమంది విదేశీ విద్యార్థులు వివిధరంగాల్లో శిక్షణ పొందుతున్నారు. ఇందులో సగానికిపైగా ఆసియా-ఆఫ్రికాలనుండి వచ్చిన వారే. విదేశీ విద్యార్థు అంటే నిజానికి పశ్చిమ జర్మనీలో ద్వేషంలేదు ఈ విషయం పశ్చిమ జర్మనీ విద్యార్థులతో చర్చలద్వారా తేలినది. ఇంతకి వారంతా ఆహ్వానింపబడ్డారు. అదేగాక ఆయా విద్యార్థుల స్వదేశాల్లో సాంఘిక వ్యవస్థ జీవనం యొక్క రూపు రేఖలు ఆయా దేశాలలో స్త్రీ పురుషులు జీవించడంలో గూడా కొన్ని సాంఘిక కట్టుబాట్లు ఉన్నాయి అని పశ్చిమజర్మనీ విద్యార్థిని చర్చలో పేర్కొన్నది.

ఈ విషయంలో ఇరు పక్షాలవారు పరస్పరం అర్థం చేసుకోవడానికి అంగీకరించారు. ఆసియా ఆఫ్రికాల విద్యార్థులకు స్వాగతం చెప్పడానికి పశ్చిమ-జర్మనీ విద్యార్థులు స్వాగతం చెప్పడానికి పశ్చిమ-జర్మనీ విద్యార్థులు పంపిన్లులై ఉన్నారు.అయితే వీరు జర్మనీలోని సాంఘికాచారాలకు అలవాటుకు అనుగుణంగా మెలగడం నేర్చుకోవాలి జర్మనీనిసహా - విద్యార్థులతో మెలిగేటప్పుడు వీరు సహనంతో ఉండాలి.

కాశ్మీర్ సమస్య పరిష్కారం అయితేనే ఇండియాతో మైత్రి

:(O):

అయూబ్ ప్రకటన

కరాచీ జూలై 15

పాకిస్తాన్ భారతదేశాల మధ్య స్నేహ సంబంధాలు నెలకొనే వరకు రెండు దేశాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంటుందని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడ ప్రకటించారు

కరాచి నుండి రావల్పిండి వరకు "ప్రజలను కలవటానికి" రైలు యాత్ర కొనసాగిస్తున్న అయూబ్ మార్గ మధ్యన ఒక స్టేషనులో ఈ ప్రకటనను చేశారు. తన పర్యటన కొనసాగిస్తూ కాశ్మీర్ సమస్య పరిష్కారమయ్యేవరకు ఈ 'స్నేహ' సంబంధం నెలకొనదని కూడాఅయూబ్ అన్నారు.

పాకిస్తాన్ కూడా అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జాకు అమెరికా విటిష్ ప్రభుత్వాలకు మధ్య జరిగిన చర్చల ఫలితంగా అక్టోబరు 1958 లో సైనిక శాసనం అమలుజరిగినదన్న విషయాన్ని నిరాకరిస్తూ రాజకీయ వేత్తలు సృష్టించిన అస్థవ్యవస్థ పరిస్థితులవలననే అక్టోబరు విప్లవం వచ్చింద హైదరాబాద్ ఖనేవాల్, మాంట్ గోమరీ, అల్లాముసాలాహూర్లలో జాతులేపిన ప్రసంగంలో అయూబ్ పేర్కొన్నారు. మాతన రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీకి తప్ప అధ్యక్షుడికి పార్లమెంటు అధికారులులేవని కూడా అయూబ్ అన్నారు.

(పి. టి. ఐ)

పంచాంగం

సోమవారం

16-7-1962

శ్రీ శుభకృతు సంవత్సర ఆషాఢ శుద్ధ చతుర్దశి రాత్రి 7-9 వరకు మూల ఉదయం 10-42 వరకు వర్జ్యం ఉదయం 9-8 మొదలు10-42 వరకు పునర్వర్జ్యం రాత్రి 7-58 మొదలు 9-25 వరకు దక్షిణాయణ పుణ్యకాలం.

వ్యాపారస్తులకు: వెండి బంగారాలు తేజి వ్రతినూలు మరుకుగానుండును. నూనె దినుసులు నిలకడ రసాయనాలు తేజి. రాజ్యాలు, ఆవరాలు కొద్ది పెరుగుదల.

రైతులకు: మామూలు వ్యవసాయపు పనులు చూచుకొనుట మంచిది.

మంచిచెడ్డలు: వృత్తి వ్యాపారాల అభివృద్ధికి, చాదాలు చాఖలు చేయుటకు గవర్నమెంటు ఆఫీసులను సంబంధించిన పనులకు,ప్రయాణాలకు హోదాలను ఉంచుకొనుటకు డబ్బులాదా దేవిలకు, కుటుంబ పరిష్కారాలకు మంచిది. పెళ్ళిళ్ళు లేవనీ కు అనుకూలంకాదు.

అదృష్ట సంఖ్యలు: 7-2-6

పెరూలో అంతర్యుద్ధ ప్రమాదం

గతనెలలో జరిగిన ఎన్నికను రద్దు చేయాలనీ అధ్యక్షునికి సైనికుల అల్టిమేటమ్

బ్యూనోస్ ఐర్స్ జూలై 15

పెరూలో ఏడుదాకైనా అంతర్యుద్ధం సంభవించే ప్రమాద పరిస్థితి ద్యోతకమవుతున్నట్టు వేడిక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

గత నెలలో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో అక్రమాలు జరిగిన కారణంగా వాటిని రెట్టుబడి చేయరాదని అధ్యక్షుడు మాన్యూల్ ప్రాడోకు సైనిక దళాలు గత రాత్రి అల్టిమేటమ్ ఇచ్చారు.

గత ఎన్నికలలో జామ పజానికి చెందిన కమ్యూనిస్టే తరుకు విక్టర్ రావుల్ హాయాడిలాటోరీ, ఎన్నికయారు.

ఈ ఎన్నికను రద్దుచేయని పక్షంలో పెరూ రాజధాని లిమా వరకూ పురోగమించడం జరుగుతుందని సైనికదళాలు బెదరించారు.

ఈ ఎన్నికలో ఫెర్నాండో బెలాండేను సైనిక దళాలు సమర్థించాయి.

ఈ డియండును అధ్యక్షుడు తిరస్కరించవచ్చనీ, తత్ఫలితంగా పాయుత దళాలు సైనిక మండలిని నియమించి ఎన్నిక రద్దు చేయావచ్చనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

బెలాండ్ ఆర్ క్విపాలో ఉన్నాడు. హాయాడిలాటోరీ గెలు పొందినప్పటికీ అధ్యక్షుడుగా తాను ఉండనని పెరూ జనరల్ మూడు నెలలక్రితం ప్రకటించాడు. (యు. యస్.ఐ.)

వేరుసెనగ పొట్టుతో అట్టలు తయారీ

లండన్ జూలై, 15

వేరుసెనగ కాయలమీది పొట్టుతో సన్నటి అట్టలను తయారు చేసే పద్ధతిని లండన్ లోని ట్రాపికల్ ప్రాడక్ట్స్ ఇన్స్టిట్యూట్ రూపొందించినది. ఉష్ణ దేశాలకు బాగా ఉపయోగపడే చాలా లక్షణములున్నవి ఈ అట్టకు.

నివాస గృహాలకూ పారిశ్రామిక భవనాలకు లైనింగ్ చేయడానికి ప్రధానంగా ఉపయోగపడుతుంది ఈ అట్టం దీనిని రూపొందించే పద్ధతిని కనిపెట్టేందుకు జరిగిన పరిశోధనలు ఉష్ణ దేశములలో చాలా కొత్త పరిశ్రమలకు దోహద పడవచ్

"పడుగు దేశాల వాణిజ్యంపై చిన్నచూపు తగదు"

(O)

తటస్థ రాజ్యాల ఆర్థిక సమావేశంలో పారిశ్రామిక దేశాలకు మసూహాయ్‌షా విజ్ఞప్తి

కైరో, జూలై 15

భారత విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీమసూహాయ్‌షా నిన్న ఇక్కడ తటస్థ రాజ్యాల ఆర్థికాభివృద్ధి మహాసభలో ప్రసంగిస్తూ సంపన్న రాజ్యాలు వర్ధమాన రాజ్యాల ప్రయోజనాలకు నష్టంకలుగ జేస్తూ కొన్ని మార్కెట్లలో ప్రత్యేక సౌలభ్యాలను పొంద ప్రయత్నించడం శోచనీయమన్నారు

వర్ధమాన రాజ్యాల్లో ఉత్పత్తి చేయబడుతున్న వస్తువులను తమ దేశాల్లోకి దిగుమతి చేయడంపై విధించిన ఆంక్షల్ని తొలగించాలని శ్రీషా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సంపన్న రాజ్యాల్ని కోరారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్టు గురించి పేర్కొంటూ ఇలాంటి వ్యవస్థీకృత వాణిజ్య మురాలు వాణిజ్య స్వేచ్ఛా ప్రోత్సాహకుల పట్ల తమకుగల బాధ్యతను గుర్తించగలవని తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

సంపన్న రాజ్యాలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడే ప్రపంచ స్థాయిన ప్రాంతీయ ఆర్థిక సంబంధాలు నిర్మాణాత్మక మంత్రాలో దృఢతరమవుతాయని శ్రీషా అన్నారు.

తిరిగి చెల్లించే విధంగా సంపన్న రాజ్యాలు వర్ధమాన రాజ్యాల చెల్లింపు నిలువలకు భారీతరంగా పరిణమించిన విధంగా పెద్ద మొత్తాల్ని అప్పుగా ఇవ్వాలని కోరుతూ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించాలని కూడా శ్రీషా సూచించారు.

వర్ధమాన రాజ్యాలకు శిక్షితులైన సాంకేతికజ్ఞుల సహాయం ఎనగూర్చుటానికై ఐక్యరాజ్య సమితి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తమ సాంకేతిక సహాయ కార్యక్రమాల్ని విస్తరింపజేయాలని కూడా ఆయన సూచించారు.

వర్ధమాన రాజ్యాల సమస్యలు ప్రపంచ సమస్యలని చెపుతూ ఈ సమస్యల్ని చర్చించి వాటిని పరిష్కరించడానికి సంపన్న రాజ్యాలు ఏ విధంగా తోడ్పడగలుగుతాయో పరిశీలించడానికి ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో అడపాదడపా సమావేశాలు జరుపుతూ వుండాలని కూడా శ్రీషా సూచించారు.

ఐక్యరాజ్య సమితి ఆర్థిక అభివృద్ధి రంగంలో కొనసాగిస్తున్న కృషికిగల ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఈ మహాసభ తీర్మానంలో నొక్కి చెప్పాలని ఆయన కోరారు. (ఏ. యస్. పి)

కొత్తా రఘురామయ్యకు తెనాలి సున్నపువర్తకుల సంఘం సన్మానం

తెనాలి జూలై 15

కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు స్థానిక సున్నపు తయారు ఎగుమతిదారుల సంఘం సన్న ఇక్కడ సన్మానంచేసింది

హార్బర్ మెంటు సభ్యుడు శ్రీచక్రధర్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యుడు శ్రీ వి సత్యనారాయణరావు శాసనసభ్యుడు యస్. వెంకటరావు యామిని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ శ్రీ రాములు పి గోవిందరావు ప్రభృతులు పాల్గొన్నారు.

దక్షిణ రైల్వే సహకారం పరిగా లేనందున చాలా యిబ్బంది జరుగుతుందనీ, ఇంతకు పూర్వం జనతాఎక్స్ ప్రెస్‌కు తగిలించబడుతున్న పాస్సెంజర్ వాగెన్ ప్రస్తుత పాసింజర్ రైలుకు తగిలించటం వలన ఎగుమతులకు ఆలస్యం ఎక్కువ అగుతున్నదని మంత్రికి సమర్పించిన మెమోరాండంలో సంఘ అధ్యక్షుడు శ్రీ వాగభూషణం పేర్కొన్నారు. సున్నపు ఎగుమతులకు భారీలు హెచ్చించబడినవని సంఘ కార్యదర్శి పి వి. సుబ్బారావు తెలియజేశారు. [స్వ వి]

జెస్సెల్‌టన్‌లో బిషప్‌గా చైనీయుని నియామకం

లండన్ జులై 15

గత రెండు సంవత్సరాలుగా బోర్నియోగా ఉంటూ వచ్చిన రైట్ రెవరెండ్ జేమ్స్ బాంగ్ లింగ్ విషోంగ్ అనే అతను ఉత్తర బోర్నియోలోని జెస్సెల్‌టన్‌లోని బిషప్ పాలిత ప్రాంతానికి మొట్టమొదటి బిషప్‌గా కాంటెర్బరీ ఆర్చి బిషప్ పేర్కొన్నారు ఈ క్రొత్త బిషప్ పాలిత ప్రాంతం యేర్పడ్డ తరవాత మిగతా బోర్నియోలోని అలాంటి ప్రాంతం కచింగ్ అని వ్యవహరింప బడుతుంది. జెస్సెల్‌టన్ లోని పారిత ప్రాంతం యొక్క ప్రారంభోత్సవమూ దోంగ్ బిషప్‌గా నియమింపబడడమూ జులై 24 న జరుగు కాయి బిషప్ దోంగ్ చైనీయుడు [నఫెన్]

మాస్కో జూలై 14

ఆర్కిటిక్ ప్రాంత లోని మురుమాన్‌స్కి అధికారి పట్టణాలను ప్రధమ పర్యాయంగా సందర్శించే నిమిత్తం రష్యా ప్రధాని రేపు వెళ్ళాలని నిర్ణయించారు. [ఎ పి]

ఆస్ట్రేలియా చేరే బ్రిటిషు విమానాల కొనుగోలు

మెల్బోర్న్ జులై 15

రాయల్ ఆస్ట్రేలియన్ వైమానిక దళంలోనూ ఆస్ట్రేలియన్ ఎయిర్ లైన్స్‌లోను క్రొత్తగా కొనే విమానాలను బ్రిటన్ నుంచే కొనవలసిందని ప్రస్తుతం ఆస్ట్రేలియా సందర్శిస్తున్న బ్రిటన్ విమానయాన శాఖామాత్యుడు మిస్టర్ పీటర్ థార్నీ ప్రకటించారు. ఆర్. ఎ ఎఫ్. కాన్బెర్రా బాంబర్లకు బదులు విక్కర్స్ టి. ఎస్ ఆర్ -2 సూపర్ సోనిక్ బాంబర్లను కొనవలసిందని మిస్టర్ థార్నీ కాస్ట్ కోరుతూ వచ్చారు [నఫెన్]

పిల్లలపైన టెలివిజన్ ప్రభావం

న్యూయార్క్ జూలై 15

పిల్లలపైన టెలివిజన్ యొక్క పరిణామాలను ప్రభావాన్ని పరిశోధించేందుకు త్వరలో నే దేశవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతాయని ఆరోగ్య విద్యా సంక్షేమ శాఖల కార్యదర్శి అబ్రహాం రిబికాఫ్ యిక్కడ వెల్లడి చేశాడు. ఈ పరిశోధన విద్యావేత్తలు శిశుసంక్షేమ నిపుణులు టెలివిజన్ పరిశ్రమ ప్రతినిధులు వీళ్ళమధ్య జరిగే సమావేశాలతో ప్రారంభ మౌతుంది [నఫెన్]

లండన్‌లో కాథరన్ చర్చి జీర్ణోద్ధరణ

లండన్, జూలై 15

నగరంలోని మరో చక్కని భవనం సెయింట్ కాథరిన్ క్రీ చర్చి బాగు చేయబడింది. 1666 లోని మహాగ్ని గ్రేట్ ఫైర్ లోనూ, ద్వితీయ ప్రపంచ సంగ్రామపు మంటల్లోనూ తగల బడకుండా నిలచి నగరంలోని చర్చిలలో కెల్లా ప్రఖ్యాతిపొందిదీ చర్చి. 1628 లో నిర్మ యింపబడ్డ యీ చర్చిని 1958 లో సరైన స్థితిలో లేనందున మూసివేశారు. 80,000 పౌనులకు పైగా ఖర్చుపెట్టి బాగుచేసి దీన్ని మళ్ళీ తెరిచారు. మొట్టమొదట కట్టబడ్డప్పుడిది ఎలా ఉందిందో యిప్పుడూ అలాగే ఉంది

హైదరాబాదు జూలై 15

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వచ్చే సమావేశం యీ నెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది. (ఎ.యన్.యస్.)

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఉద్యమానికిమాస్కోలో నిరోధం

శాంతి మహాసభ ప్రతినిధుల ఊరేగింపును నిష్ప్రయోజనంగా ఆపిన సంఘటన

మాస్కో, జూలై 15

మాస్కోలో అంతర్జాతీయ నిరాయుధీకరణ సమావేశానికి హాజరవుతున్న వారిలో కొందరు అణ్వాయుధ పాటవ పరీక్షకు తమ అసమ్మతిని తెలుపుతూ శుక్రవారం ప్రారంభించిన ఒక ఊరేగింపు సోవియట్ ప్రభుత్వం బలవంతంగా ఆపివేసింది. మాస్కో రెడ్ స్క్వేర్‌లో ఆ ఊరేగింపులో పాల్గొన్న వారందరూ నిశ్శబ్దంగా నిలుచున్నప్పుడు వారి చేతుల్లోని నివాదపు అట్టలను లాగి వేశారు

ఇండియా జపాన్ నార్వే డెన్మార్క్ బ్రిటన్ కెనడా అమెరికాలకు చెందిన సుమారు 40 మంది ప్రతినిధులుగల అట్టలు తమ ప్రచార పతాకాలతో రెడ్ స్క్వేర్ ద్వారా ఊరేగుతూ క్రెమ్లిన్ లోని ప్రభుత్వ కార్యాలయాలు మాస్కోలోని పశ్చిమ దేశాల రాయబార కార్యాలయాల మీదుగా వెళ్ళాలనుకుంటే.

ఈ విషయం తెలిసిన వెంటనే అనిరాయుధీకరణ సమావేశం ప్రారంభం చేసిన సోవియట్ కమ్యూనిస్టు అభిమాను లందరూ ముట్టమొదట ఆ ఊరేగింపు లేవదీయకుండా నిలిపివేయాలని ప్రయత్నించారు కట్టచివరకు వారివందరూ తిరిగి వారి వారి దేశాలకు పంపివేస్తానని బెదరించడంతో మాస్కో విధుల గుండా జరుగవలసిన ఊరేగింపును ఆపుకున్నారు. దీనికి బదులుగా రెడ్ స్క్వేర్‌లో రెండు గంటలపేపు నిశ్శబ్దంగా తమ ఆక్షేపణ తెలియజెప్పామని నిశ్చయించుకొన్నారు రెడ్ స్క్వేర్‌కు వారొచ్చేవరికీ సోవియట్ భద్రతాదళాలు ప్రవేశ పథకాలు మొదలగు వాటిని లాక్కొన్నవి.

సోవియట్ ప్రభుత్వం వ్యతిరేకించినప్పటికీ మాస్కోలో జరిగే అణ్వస్త్రాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వవలసిందిగా కాంబు నిషేధోద్యమ నాయకుడు లార్డ్ బెర్ట్రాండ్ రస్సెల్, లండన్ లో విజ్ఞప్తి చేశారు.

నిరాయుధీకరణ సమావేశానికి అధ్యక్షత వహించిన సోవియట్ అధికారులు కమ్యూనిస్టు నాయకులు, ప్రతినిధులు మరిపెట్టిన పత్రాలు చూచి చీకాకు చెందినట్లు తెలిసింది ఆ పత్రాలలో అణ్వాయుధ పాటవ పరీక్షలను జరిపినందుకు రష్యాను విమర్శించటంతోపాటు, రష్యన్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

యుద్ధము శాంతి జీవన్మరణ సమస్యల సమయమై తేలే నిర్ణయాలను గురించి కార్మికుల నోళ్లు సోవియట్ ప్రభుత్వం కట్టి వేసిందనీ అంటూ, ఇతర దేశాలకు చెందిన కామికులను ఆ ఆయుధాలతో బెదిరించేటందుకు రష్యా విస్ఫోటనమేయిపోయిందని ఆ ప్రాంతంలో ప్రశ్నించారు.

ఈ వారంలో మాస్కో మహాసభ పూర్తి అవుతుంది. కమ్యూనిస్టు పార్టీకి మద్దతునిచ్చే ప్రపంచ శాంతి సంఘం ఆధ్వర్యాన జరిగే ఆ సమావేశంలో అనేక విదేశాలుగా విధాన సమస్యల పరిష్కారంలో రష్యాను బలపరుస్తూ ఆ సమావేశంలో ప్రసంగిస్తారని భావించారు.

తెలంగాణాలో ఖనిజ సంపదవల్ల 19 లక్షల ఆదాయం

హైదరాబాదు జూలై 15

తెలంగాణా ప్రాంతంలో ఖనిజ సంపదవల్ల 1960-61 సంవత్సరంలో 18,57,400 రూపాయల ఆదాయం లభించింది అందులో 14,53,268-18 రూపాయలు కొత్తగుకు సంబంధించింది.

కొత్తగుద్వారా వచ్చిన ఆదాయం అంతకు పూర్వపు సంవత్సరానికన్న 2,94 లక్షలు పెరిగింది ఖనిజాలద్వారా ఆంధ్రప్రాంతంలో 8,86,800 రూపాయలు ఆదాయం వచ్చింది [ఎ. ఎన్. ఎస్.]

అరవింద ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి మహాసభ

హైదరాబాదు, జూలై 15

శ్రీ అరవింద ఆశ్రమానికి సంబంధించిన కొత్త ఉపశాఖ "ప్రపంచసమితి" ఆధ్వర్యాన పాండిచ్చేరిలో ప్రపంచ శాంతి మహాసభ త్వరలో జరుగుతుంది.

ఈ సందర్భంలో గత గురువారం నాడు యిక్కడకు వచ్చిన "ప్రపంచ సమితి" కార్యదర్శి డాక్టర్ జె. హెచ్ ఎస్ స్మిత లెక్ ఫ్యూ అతిథి గృహంలో మాజీరాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో సంప్రతింపులు జరిపారు. (ఎ. యన్. యస్.)

భూమిశిస్తు హెచ్చింపుబిల్లుకు పశ్చిమ గోదావరి రైతు సభ తీవ్ర నిరసన

(O)

ఈనెల 24 న తాలూకా ఆఫీసులముందు ప్రదర్శనలు జరపడానికి తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

తాడేపల్లిగూడెం జూలై 15

అదనపు పన్నుల భూమిశిస్తు బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం నాడిక్కడ శ్రీ కృష్ణా జాలాజిటాకీస్ హాలులో పశ్చిమ గోదావరి జిల్లారైతుసభ శ్రీ భూపతిరాజు అధ్యక్షతన జరిగింది. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ఈ రైతు-భూస్వాముల సభకు కమ్యూనిస్టు కార్యదర్శి సుబ్బాతాతరాజునట్టు తెలియచున్నది. వివిధ జిల్లా ప్రాంతాలు చేసి ప్రాంతములనుండి చాలామంది రైతు-భూస్వాములు హాజరైనారు. కాంగ్రెస్ శాసనసభ్యులు మాత్రం రాలేదు కాంగ్రెసు మంత్రులు, శాసనసభ్యులతో తరచుకనిపించు కాంగ్రెసువారుమాత్రం పాల్గొన్నారు. కాని కొందరు కాంగ్రెస్ శాసనసభ్యుల సహకార సానుభూతులే సభకున్నట్లు రాజకీయ ప్రయోజనాలు కాంగ్రెస్ రాజకీయ వాదులవైనప్పుడు ఈ ఉద్యమం వెనుకనున్నట్లూహించవలసి వస్తున్నది.

ఈ సభలో ఏకగ్రీవంగా చేసిన సుదీర్ఘ తీర్మానంలో ఈ అదనపు పన్నులు ప్రభుత్వానికి ఆర్థిక నష్టం లేకుండా పేదలమైనదిగార్థవదిగనమధ్యపాన నిరోధ చట్టమును రద్దుచేసి సుమారు 16 కోట్ల ఆదాయంతో ప్రజాశిక్షా శాలమున రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుమని పెంక్టు కమిటీ పరిశీలనలోగల శిస్తు పెంపుదల బిల్లువలన ఇప్పటికే భరించలేనంతగా మన్న పన్నులు రెట్టింపు అగునని, భూమి ధరలు పెంచటవలన ఆదాయము పెరుగుదలకు సరిగా వ్యవసాయోత్పత్తి వ్యయం విపరీతముగా పెరుగుట రైతు-భూస్వాముల జీవన వ్యయాలు పెరుగుట ప్రభుత్వం గుర్తించాలనీ ప్రభుత్వం వెంటనే ఈ శిస్తు పెంపులకుసంబంధించిన బిల్లు ఉపసంహరించవలెననీ లేదా కనీసం ఆరు మాసాలు వ్యవధితో ప్రజాభిప్రాయానికి తెలియజేయమనీ ఈపన్నుల పెంపుదల ఉపసంహరించుకోకున్న శాసనోల్లంఘనం చేయవలసి వచ్చుననీ వున్నది.

లోక్ సభ సభ్యురాలు శ్రీమతి వీర మాచనేని విమలాదేవి కేంద్ర ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాలు. ఆంధ్ర యెడల పక్షపాత మోయనిపించు తక్కువ సహాయము మొదలగు విషయాలు గూర్చి ఉపన్యాసిస్తూ కాంగ్రెస్ శాసన సభ్యులకి ముఖ్యమంత్రి భయపడుచున్నట్లున్నదన్నారు

సర్వశ్రీ కలిదిండి గంగారాజు మక్కబుల్లి తిరుపతిరాయుడు. భోగరాజు పట్టాభి. మొటమర్రి సీతారామాంజనేయులు, ప్రత్తి శేషయ్య, సీతయ్యనాయుడు ఉద్దంరాజు రామం. నిడుమోలు భూషణరావు నరహరిశెట్టి లక్ష్మీపతిరావు పెన్నెత్తు భాస్కరరాజు కుంటముక్కల బుచ్చిరాయుడు, వి. వి. ఎస్. శర్మ భూపతిరాజు రామ్మూర్తిరాజు మానం వేంకటరామయ్య, కపిల భూగి జగన్నాథం సంకుఅప్పారావు మొదలగు వారు ఉపన్యసించారు.

జూలై 24 తేదీన ప్రతి తాలూకా ఆఫీసు ఎదుట ఈ సందర్భముగా శిస్తు పెంపుదల నిరసన ప్రదర్శనాలు చేయుటకు, 15గురు సభ్యుల ఉపసంఘమును హైదరాబాదు, ప్రభుత్వమునకు తమ కష్టంకలిగిస్తున్నట్టు తెలుపుటకు తీర్మానించారు. సర్వశ్రీ భూపతిరాజు రామూరి, రాజు (కుముదవల్లి) అధ్యక్షుడు: మన్నెబుల్లి తిరుపతి రాయుడు దేవ ఉపాధ్యక్షుడుభోగరాజు పెద్దరాజు(గుండుగొలను కార్యదర్శి భూపతిరాజు సుబ్బాతాతరాజు [తెండ] నేగెప్పన వేంకట సోమరాజు [మహాదేవపట్నం] కపిల భోగి జగన్నాథం యార్లగడ్డ పోలిపెట్టి [నవుడూరు] పోలిపెట్టి శేషావతారం, నిడుమోలు భూషణరావు [నర్సాపురం] భూపతిరాజు లక్ష్మీ నరసరాజు [జిన్నూరు] వి. వి. యస్. శర్మ [తణుకు] పెమ్మర్తి వేంకటరామన్న [వెల్పూరు] వాగిరెడ్డి, ఉద్దరాజు రామం. సంకు అప్పారావు ఎం. ఎల్ సి. [తణుకు] ఇందుకూరి సుబ్బరాజు [మారంపల్లి] కలిదిండి గంగరాజు [కెరదరం.] [వి ఎ శేషయ్య [మాధవరం] ఎస్. బి సి రంగాచారి కొమ్మూరెడ్డి రామనాథం పుప్పాల రామ్మూర్తి [పూళ్ళ[అన్నె వేంకటేశ్వరరావు [పేలూరు] నరహరిశెట్టి లక్ష్మీపతిరావు [ఎర్రగూడెం] గథారఘువాయకులు [చిర్నాయిగూడెం] కుంటముక్కల బుచ్చిరాయుడు [మంకపల్లి] పెన్నెత్తు భాస్కరరాజు [పింగవరం] చింతలపాటి లచ్చిరాజు [గణపవరం] మొదలగువారు పోలవరం శాలూకా ప్రతినిధులు సభ్యులు సభలో స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి మొదలగువారి శిస్తు పెంపుదల బిల్లును వ్యతిరేకించే కరపత్రాలు పంపివారు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా గల కాంగ్రెస్ ప్రభుత్వంతో సమలువున్నవారు తదితరులు సభలోకి రాకుండా పరివర పాలాల్లోనుండి దూరశ్రవణ యంత్రాల్లో ఉపన్యాసాలు విన్నారు.

బిలులో కాంగ్రెసు స్వతంత్రపార్టీ వారేగాక కమ్యూనిస్టుపార్టీలో చాలమంది వారి సానుభూతిపరులు భూస్వాములై యున్నారు.

సభ జరుగుచున్న సినిమాహాలులైట "సంజీవరెడ్డి ప్రభుత్వంపై అలూరి సవాల్" అని అరుస్తూ చిన్న పుస్తకాలు విరివిగా అమ్ముడు పోయాయి. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శాసనమండలి సభలోచేసిన ప్రసంగాన్ని పాలకొలులో ఒకరు ముద్రించి: చారు. ఈ విశేష శుక్రవారం ఉదయం వెయ్యి ప్రతులు పట్టుకువచ్చినట్లు వెల 10 నయాపైసలు సభ అయ్యేటప్పటికి 900 ప్రతులు పైగా అమ్మినట్లు చెప్పినవాడు.

ఉపన్యాసకులు చాలమంది వ్యవసాయానికి అవసరమయ్యే ఎరువులు మొదలైనవి చికటిబజారులమ్మకం అధికధరలు గూర్చి ప్రస్తావించారు. తోటల్లో పర్యటన భావం ఈ బ్లాకు మార్కెటు మనీ రేల అరికట్టలేక పోయామన్నారనే గాదు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పెద్ద భూస్వాములే ఈ బ్లాక్ మార్కెట్ చేసేవారనీ చెప్పుకుంటున్నారు.

శుక్రవారం ఉదయం అలంపురం గ్రామస్థులు వ్యవసాయోత్పత్తి వ్యయం హెచ్చినందున రైతులు అప్పులతో నున్నందున శిస్తులు హెచ్చించిన చెల్లించలేదని శిస్తులు హెచ్చించవద్దని కోరుతూ ముఖ్యమంత్రికి మహజర్ పంపివారు.

"ప్రజలను సుశిక్షిత పాలకులుగా తీర్చిదిద్దడమే ప్రధాన కర్తవ్యం"

(O)

మైసూర్ పంచాయతీరాజ్ ద్వితీయ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ ప్రధానినెహ్రూ ఉద్బోధ

బెంగుళూరు జూలై 15

రాష్ట్రపతి పదవిని కానీ, ప్రధానమంత్రి పదవినికానీ భగవంతులు అలంకరించగల అవకాశం ప్రతిభారతీయ బాలునికి బాలికకు కూడా ఉన్నదని ప్రధానినెహ్రూ నేడిక్కడ ప్రకటించారు

నెహ్రూ అనంతరం ఎవరో అని కొంతమంది వినిపాటా లేని ప్రబుద్ధులు తరచుగా ప్రశ్నిస్తున్నారని వారికిదే నా సమాధానం.

"కళ్ళుతెరచి మీ చుట్టూ ఒకసారి తిలకించండి. నెహ్రూ అనంతరం దేశ సారథ్యాన్ని చవటగల ధీమంతులు వేల, లక్షల సంఖ్యలో మీకు సాక్షాత్కరిస్తారు.

మైసూరు ప్రదేశ్ పంచాయితీరాజ్ పరిషత్ ద్వితీయ సదస్సుకు లాల్ బాగ్ గెస్ట్ హౌస్ నద్ద ప్రారంభోత్సవం చేస్తూ వార్డు మెంటు సభ్యులుగా తయారవడానికి మాత్రమే పంచాయితీరాజ్ శిక్షణ నివ్వడం ప్రధానమంత్రి పదవిని అలంకరించగల ధీమంతులుగా తీర్చిదిద్దడానికి కూడా దాని లక్ష్యమని ప్రధాని అభిభాషించారు.

వైస్రాయిలు గవర్నర్లతో కూడిన బ్రిటిష్ రాజ్యపాలనకూ లేక నవాబులు రాజులూ మహారాజుల పాలనకూ అలవడిన భారతీయులకు 'అగ్రస్థానంలో ఎవరో ఉండాలనే' భావన ఇంకా సమసి పోలేదనీ, ఆ విధంగా గత చరిత్ర ప్రభావితమైనదనీ ప్రధాని అన్నారు.

"భారత దేశంలో సర్వాధికారులను మనం కాంక్షించం" అని ఆయన అన్నారు.

ప్రతి దేశంలోనూ గొప్పవారున్నారనీ, కానీ ప్రతి ఒక్కరూ కొంత పరిమితి వరకూ గొప్పతనాన్ని సంపాదించగలరనీ, తత్ఫలితంగా ఉన్నత బాధ్యతల నిర్వహణా సమర్థులు ఉద్భవిస్తారనీ ప్రధాని అభిభాషించారు.

"అశిక్షితులవల్ల మహత్తర కార్యసాధన చానందున అర్థులమ. మశిక్షితులనూ మనం కాంక్షిస్తున్నాం దేశ పురోగమనానికి ప్రముఖ ఇంజనీర్లు రైతులు పరిపాలనా నిర్వాహకులూ అవసరం. వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్రాలపై ఆధారపడిన ఆధునిక ప్రపంచాన్ని ప్రజలు అవగాహన చేసుకోవాలని వాంఛిస్తున్నాం. ఆధునిక ప్రపంచాన్ని అవగాహన చేసుకోలేక పోతే తగు అభివృద్ధిని పొందించలేం సమస్యలను పరిష్కరించజాలం అందువల్ల లక్షలసంఖ్యలో మశిక్షితులను తయారుచేయాలి" అని ప్రధాని అన్నారు.

"దేశంలోని ప్రతిఒక్కరూ ప్రధానులే కారు. అయినా ఎక్కువమంది ప్రధానుల అవసరం కూడా లేదు. కానీ ప్రధానికంటె ముఖ్యమైన బాధ్యతలను నిర్వర్తించేవారున్నారు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి" అని ప్రధాని అన్నారు.

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రస్తుత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌లను ఉదాహరిస్తూ వీరిరువురూ సామాన్య రైతుదశనుంచి మహత్తరమైన దేశ సేవానిరతి ద్వారా అత్యున్నత పదవి నలంకరించిన మహనీయులు డాక్టర్ ప్రసాదీ అని శ్లాఘించారు సంపన్న కుటుంబానికి చెందకుండా స్వకీయ సామర్థ్యం, త్యాగ నిరతివల్ల ప్రపంచంలో మనకు అత్యంత ఖ్యాతిని కొనివచ్చి ప్రస్తుతం ఆత్యున్నత స్థానాన్ని అలంకరించిన మనీషి డాక్టర్ రాధాకృష్ణన్ అని ప్రధాని ప్రకటించారు

"అవకాశాన్ని అలక్షిస్తే భారత దేశంలో పెక్కుమంది రాజ్ ప్రసాదులు రాధాకృష్ణన్‌లు అవతరించగలరని నిశ్చయిస్తున్నాను. అని ప్రధాని ఉద్గరించారు.

"కాని యువకులకు వేడుకుపంటి పదవి కాళ్ళలేదు. అది వారి అపరాధం కాదు "అని అయన అన్నారు

సరైన పోషణ పెంపకం లేక పిల్లలకు లేనందుకు ఆయన చింతిస్తూ "వారికి సరయిన గృహవసతి లేదు విద్యా సౌకర్యం లేదు. ఏ అవకాశాన్ని వారు పొందలేదు. అందువల్ల పిల్లలు యావన్మందికీ తద్వారా మైన అవకాశాలకు కల్పించడం మన ప్రథమ కర్తవ్యం" కాని భారత ప్రతినిధులైన వారిని తగు విధంగా పెంచడం మన విధి అని ఆయన అన్నారు.

నివాస, విద్యా సౌకర్యాలను కల్పించడం మాత్రమే చాలదనీ, ఆత్మ విశ్వాసంతో బాధ్యతత్వం స్వీకరించేట్లుగా శిక్షణ నివ్వాలనీ అవాడే వారు తమ బాధ్యతలను నిర్వర్తించగలరని ప్రధాని వివరించారు.

సర్వవిధాలా ప్రజలకు శిక్షణ నిచ్చినవాడే స్వచ్ఛమైన సుస్థిరమైన ప్రజాస్వామ్యాన్ని వెలికొస్తాడనని ప్రధాని అన్నారు. సుస్థిరమైన ప్రజాస్వామ్యం డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పై కాని రాధాకృష్ణన్ పై కాని, జవహర్ లాల్ నెహ్రూపై కానీ ఆధారపడినది కాదనీ, కలభై కోట్లమంది ప్రజలపై ఆధారపడినదనీ అందువల్ల సుస్థిర ప్రజాస్వామ్య సంస్థానకు ప్రతి ఒక్కరూ సుశిక్షితులై ఉండాలనీ ప్రధాని అన్నారు.

మహత్తర కార్య సాధనకు దీర్ఘకాలం అవసరమైనట్లుగానే ఈ కార్యక్రమానికి కూడా వ్యవధి అవసరమని ఆయన అన్నారు తమాషా చేసి కాని గగనంపై దృష్టిగిడ్డి కాని ఎదో జరగాలనీ ప్రార్థించికానీ జాతి స్వరూపాన్ని మార్చజాలమని నిరంతరకృషి, త్యాగనిరతిద్వారామాత్రమే సాధ్యమని ప్రధాని పేర్కొనింది.

ఏ బాధ్యతను నిర్వర్తించదానికైనా ఆత్మవిశ్వాసం సామర్థ్యం అత్యంతావశ్యకమనీ బాధ్యతాస్వీకరణ ద్వారానే అది అలవడుతుందని ప్రధాని అన్నారు.

"పరిపాలనా నిర్వహణాబాధ్యతలో లక్షలాది ప్రజలకు శిక్షణనిచ్చే విద్యాసంస్థ పంచాయతీరాజ్ దానివల్ల లాభం పొందాలని కాంక్షిస్తే వాస్తవిక అధికారాన్ని ఇవ్వాలని అయన అన్నారు

అధికారాన్ని స్వీకరించే కొందరు పొరపాట్లు చేయవచ్చునికానీ అధికారంతో పాటే బాధ్యతలనుకూడా అతడు స్వీకరించడం జరుగుతుందనీ అందువల్ల ఎక్కడ పొరపాట్లు చేస్తాడోఅనే భయంతో అసలు అధికారాన్ని ఇవ్వకపోవడంకంటె ఇవ్వడం సమంజసమనీ, తద్వారా భారత్ ప్రజలలో విశ్వాసం ఉండడం జరుగుతుందని ప్రధాని అన్నారు.

పంచాయతీ రాజ్‌లోను ప్రజాస్వామ్యంలోను తనకు ఉన్న విశ్వాసం వలనే ఈ విషయం చెప్పటం లేదనీ పేర్కొంటూ "భారత్ ప్రజలలో నాకు పరిపూర్ణ విశ్వాసంఉన్నది. అదే నాకు శక్తిని సమకూర్చింది. భవిష్యత్తుపై ఇక నాకు బెంగ లేదు ప్రజలలో నాకు విశ్వాసం ఉన్నది" అని ప్రధాని అన్నారు

"నెహ్రూలు వస్తూఉంటారు. పోతూ ఉంటారు. అదే ప్రపంచరీతి. కాని భారత దేశంలో ప్రజలు ఉంటూనే ఉంటారు గట్టిపు వాదులు వేస్తూ నూతన నాయకులకు తయారు చేస్తూ ఉంటారు అంచలవారిగా ఆ వాయకత్వం అలా సాగిపోతూ ఉంటుంది". అని ప్రధాని అన్నారు.

పంచాయతీరాజ్‌లో అధికారులు లోక్యం కలుగ చేసుకొంటు ఉండడంవల్ల వాస్తవంగా ప్రజలకు అధికారం సంక్రమించలేదని ఆయన అన్నారు "అధికారులు అవసరమైనప్పటికీ ప్రజల అధికారానికి వారు అడ్డురాకూడదు బాధ్యతా నిర్వహణలో ప్రజలకు తోడ్పడుతూ తగు సలహాలను సూచించవలసి ఉన్నది" అని ప్రధాని అన్నారు

మైసూరులో ఉన్నత ఉద్యమ నిర్వాహకానికి ఈ పదమ్ము తోడ్పడగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేస్తూ యావత్తు దేశ బాధ్యత మీ బుజస్కంధాలపై ఉన్న విషయాన్ని విస్మరించరాదు. ఉత్తరమున గల హిమాలయాల నుంచీ, దక్షిణాన గల హిందూ మహాసముద్ర వరకూ గల పాలితపాలనా నిర్వహణ మై ఉన్నది" అని ఆయన అన్నారు.

"భారత దేశంలో ఎన్నో మతాలు, రాష్ట్రాలు భాషలు కులాలు, భాషా వరణాలు ఉన్నాయి కానీ బాటన్నిటికంటె ముఖ్యమైన పక్షత్వం, దేశ ఐక్యతలనే మీ పిలలకు బోధించాలి మన అనైక్యతే దుష్పరిణామాలను గతంలో అనుభవించి ఉన్నాం అనుకుచితత్వమే తిరిగి స్వైర విహారం చేయరానికి అనుమతించకూడదు"అని ప్రధాని హితవు చెప్పారు

వైజ్ఞానిక సాంకేతిక శాస్త్ర సమ్మిళితమైన ఆధునిక ప్రపంచానికి అనుగుణ్యంగా వ్యవహరించాలని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అనుసరించాలనీ ప్రధాని అన్నారు

ప్రధాని తన 35 నిమిషాల ప్రసంగాన్ని ముగిస్తూ మైసూరు నలుమూలలనుంచీ హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి "నెహ్రూ అనంతరం ఎవరు? అని ప్రశ్నించేవారికి గట్టి సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను."అని అన్నారు.

ఈ సందర్భంలో ప్రచురితమైన పాంపరీరును ఆవిష్కరిస్తూ స్వరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో పంచాయితీరాజ్‌తో తాకుగల సంబంధాన్ని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వివరించారు.

గామ సంచాయితీల ప్రాముఖ్యత భారతదేశాభివృద్ధికి పునాది వేయడం సాధ్యమని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ అన్నారు.

ఈ సదస్సుకు మైసూరుముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప అధ్యక్షతవహించారు. ఏ.టి ఐ

ఉద్యోగార్థులైన వికలాంగుల వైద్య నిబంధనల సడలింపు

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 15

మూడూలు ఎంప

సత్వరనిరాయుధీకరణ సాధనకు కృషి

—(o)—

మాస్కో మహాసభ ప్రకటన

మాస్కో జూలై 14

అఖిలరష్యా పరిషత్తు తరఫున పరిమిత నిర్మాణము సాగించడంతోపాటు నిరాయుధీకరణకు తగు చర్యలు గైకొనాలని ప్రపంచ శాంతి నిరాయుధీకరణ సభకు సోవియట్ కమ్యూనిస్టు పక్షపు సభ్యులు శనివారం ప్రకటన చేశారు

అపరిమితమైన తనిఖీ విధానాన్ని నిరాకరిస్తూ అమెరికా సాధారణ సంపూర్ణ నిరాయుధీకరణకు నడ్డంగా అడ్డుపడ్డ కారణంగా తనిఖీ ఉండరాదని సోవియట్ యూనియన్ ప్రతిపాదించడంద్వారా ఈ రెండూ నిరాయుధీకరణకు వ్యతిరేకిస్తుందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు

ఈ సమావేశంలో ఆమోదం పొందవలసిన జరిగిన ఈ ప్రకటనపై బ్రిటన్ అధికార పరిధిలకుల తరఫున కింగ్స్లీ మార్టిన్ ప్రపంచ ఆరోగ్యసంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ జాక్ చెస్టర్ మొదలైన వారూ వ్యక్తిగతంగా ఇటాలియన్ రచయిత కార్లో లెవీ మొదలైన వారూ సంతకాలు చేశారు. [రాయిటర్]

విస్తృత మలయేసియా

—*—

పర్యాటన గురించి ఈ నెలలో సమాలోచనలు

లండన్ జూలై 14

మలయేసియా సమాఖ్య పర్యాటన గురించి బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌తోనూ, ఇతర బ్రిటిష్ మంత్రులతోనూ సమాలోచనలు జరిపేందుకు మలయా సమాఖ్య ప్రధాన మంత్రి టుంకూ అబ్దుల్ రహమాన్ ఈ నెలలో లండన్‌కు వస్తారు పర్యాటన చేయాలనుకున్న మలయేషియా కమాఖ్యలు మలయా సింగపూరు సారవాక్ ఉత్తర బోర్నియో బ్రూనీల ఉద్దేశం ఈ సమాలోచనలు జూలై 16 వ తేదీనప్రారంభ కావలెను ఈ సమాఖ్య పర్యాటన గురించి ఆయా దేశాల ప్రతినిధులు తెలుసుకొనేందుకు సారవాక్ ఉత్తర బోర్నియో బ్రూనీలలో కలోనియం వర్యటించి వచ్చినది. నివేదికను క్షుణ్ణంగా పరిశీలించినది. పర్యవసానంగా ఇర్పడు ఈ సమాలోచనలుపర్యాప్తమైనవి

హిందీ ప్రమాణపత్ర వితరణోత్సవము

హైదరాబాదు జూలై 14

విజయవాడ నాగార్జునసాగర్ లో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి. భాస్కరరావు అధ్యక్షతన ప్రమాణపత్ర వితరణోత్సవము జరిగినది స్థానిక హిందీ ప్రచారకులు శ్రీ సాధు సత్య నారాయణ ప్రోత్సాహం లేబుతూ స్థానికంగా జరుగుతున్న హిందీ ప్రచార కార్యక్రమాన్ని వివరించారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరిలక్ష్మీ నారాయణశర్మ హిందీ ప్రారంభిక పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ప్రమాణపత్రములొసంగిరి. విజయవాడలో జరుగుచున్న హిందీ ప్రచార కార్యక్రమాన్ని ప్రశంసించు చూ పాదూన్న కార్యక్రమంనుండి ఉన్నత పాంతేకిక నిపుణులనరకు హిందీసభ్యత నిందుటలో చూపుచున్న ఉత్సాహానికి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇంకా అత్యధిక సంఖ్యలో హిందీని అందరూ అభ్యసించి రాజభాషకు పుష్టి కలిగించవలసినదిగా కోరారు

శ్రీ ఉ రాఘవాచారి ఎమ్ ఎల్. ఏ. హిందీ నేర్చుకొనవలసిన అవశ్యకతను వివరిస్తూ దాని ఔన్నత్యాన్ని గురించి ముచ్చటించారు.

స్థానికంగా హిందీప్రచారం కొనసాగిస్తున్న హిందీ ప్రచారకులుశ్రీ పెమ్మరాజు సుబ్బారావు శ్రీ రామదాసు ఉపన్యసించారు

పాతకార్ల సర్వీస్‌పై పరిశీలన

లండన్ జూలై 14

వస్త్రే అకురాలుకాలంలో బ్రిటన్‌లో ఆరుసంవత్సరాలకు పైగా వాడబడ్డ కార్లు రోడ్లపైన యెతవరకు ప్రయాణానికి పనికివస్తాయి అని తెలుసుకునేందుకు వాటిని పరీక్షచేసే పద్ధతి ప్రవేశపెట్టబడుతున్నారు అలాంటికార్లన్నిటికి నిర్బంధంగా ఈ పరీక్షలు జరుగుతాయి 7 సంవత్సరాలకుపైబడ్డ కారు దాదాపు 8,000 000 లు ఉన్నాయి ఇవన్నీ సాంవత్సరికంగా పరీక్షలకు సుగుణాలాల్సి ఉంటుంది ఈ పరీక్షల్లో బ్రేకులు స్టీరింగు లైట్లు కనిపిస్తే ఏమాత్రం నమస్కరించి ఏవా ప్రయోజనకరమూలా అని పరీక్షిస్తారు

పాకిస్తాన్‌లో మార్షల్ లా

అమెరికా ప్రమేయం లేదని అయూబ్ స్పష్టీకరణ

కరాచి జూలై 14

పాకిస్తాన్‌లో సైనిక శాసనాన్ని అమలు పెట్టడంలో అమెరికా ప్రమేయం ఉన్నదన్న విషయాన్ని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడు ఖండించారు

దేశంలోని రాజకీయ నాయకులు యావన్మంది కల్పించిన అరాచకత్వమే సైనికశాసనం ప్రకటనకు కారణమని ఆయన పేర్కొన్నారు

న్యాయశాఖామంత్రి ఫజల్ ఇలాహీ అయినప్పటికి పాకిస్తాన్‌లో వచ్చిన అన్నివిధ మార్పులకు అమెరికా వెనుకనుండి నడిపిస్తున్నదా తన సోదరుడు సర్దార్ బహదూర్ గతవారం జాతీయసభలో చెసిన ఆరోపణకు సమాధానంగా అయూబ్ ఖాన్ పైవిధంగా చెప్పారు పి. టి. ఐ.

రష్యాలో అరవిందఘోష్ వ్యాసాలు, పసంగాల సంపుటి ప్రచురణ

మాస్కో జూలై 14

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పుడిన కీ. శే అజయ్ కుమార్ ఘోష్ వ్యాసాలూ ప్రసంగాల సంపుటి మొకటి ప్రాచ్య సాహిత్య ప్రచురణాలయం ఇంగ్లీషులో ప్రచురించింది భారత దేశంలోనికొన్ని అత్యంత ముఖ్య ఘటనలకు సంబంధించిన చారిత్రక వ్యాసాలు కూడా కొన్ని యిందులో పున్నాయి. కీర్తిశేషులైన యీ భారత కమ్యూనిస్టు నాయకుని కైలి అతిగొప్పదైనవి యీ సంపుటిలోగల ఆయన రచనలలో చాలా భాగం యిదివరకు భారత కమ్యూనిస్టు పార్టీవారి 'న్యూయేజ్' వార మాస పత్రికలలో ప్రకటితమైనవే 1947 నుండి 1962 జనవరి వరకూ అంటే ఆయన మరణానికి కొద్ది రోజుల ముందు వరకూ అనేక ఘటనలకు సంబంధించిన రచన విని అధునాతన భారత దేశపు ప్రధాన ఆర్థిక రాజకీయ సమస్యలు వాటిలో చర్చించబడ్డాయి.

చాలకాలం క్రితం వ్రాసిన 'భగత్ సింగ్ -అతని సహచరులు" అనే వ్యాసము సోవియట్ కమ్యూనిస్టుపార్టి 22వ మహాసభను గురించిన "కమ్యూనిజం నిర్మాతల మహాసభ" అనే వ్యాసము యీ సభలో ఆయన చేసిన ప్రసంగము యీ సంపుటిలో వున్నాయి "వరల్డ్ మార్క్సిస్ట్ రివ్యూకు వ్రాసిన 'భారతీయ పరిస్థితి కొన్ని లక్షణాలు" అనే వ్యాసం సంపుటి చివరలో వుంది

అరవిందఘోష్ మరణ వార్తను ప్రకటిస్తూ ఆయన విప్లవ జీవితచరిత్ర సంగ్రహాన్నిస్తూ, ఆయన ఉత్తేజకరమైన వాయకత్వానికి జోహారు అర్పిస్తూ భారత కమ్యూనిస్టు పార్టి జాతీయ సంఘం చేసిన ప్రకటనతో యీసంపుటం ప్రారంభమవుతుంది

అంతర్జాతీయ కమ్యూనిస్టు కార్మికోద్యమానికి ఆయన చేసిన సేవ అందులో ప్రకంసించబడింది. తరవాత సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ భారత కార్మికవర్గ నాయకుని అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ పంపిన సందేశం ప్రచురించబడింది "ప్రవ్దా"లో వెలువడిన ఘోష్ జీవిత సంగ్రహం కూడా యీ సంపుటిలో వుంది

వి.వి బలబుషేవిచ్, ఎమ్. హెచ్ బార్బోవా పి.ఎమ్. సాన్త్కోల్ వీరు దీనికి సంకలన కర్తలు

ఆఫ్రికా అభివృద్ధి కార్యక్రమాలలో అమెరికా సహాయం

వాలిస్బరీ, జూలై 14

దాదాపు 300 ల మంది అమెరికా పౌరులు అందులో చాలా మంది విశ్వవిద్యాలయాల విద్యార్థులు వైద్య సిబ్బంది ప్రొఫెసర్లు నీగ్రో మంత్రి రెవరెండ్ జేమ్స్ హెచ్. రాబిన్సన్ న్యూయార్క్ స్థాపించినది ప్రైవేటు వ్యక్తులు మద్దతు యిచ్చేది అయిన కార్యక్రమం "క్రాస్‌రోడ్స్ ఆఫ్రికా" అనే దానిలో పాల్గొనేందుకు ఆఫ్రికాకు విమానంలో రానున్నారు. 27 జట్టులుగా విభజింపబడే యీ విద్యార్థులు వాళ్ళ వేసవి సెలవుల్ని రొడీషియా సమాఖ్యలో సహా ఉండే 16 ప్రాక్ మధ్య ఆఫ్రికా దేశాల్లో గడుపుతారు. వాళ్ళల్లో చాలా మంది ఆఫ్రికా ప్రజలతో కలసి గ్రామీణ పాఠశాలలను వైద్య శాలలను, విశ్రాంతి స్థలాలను యువజన కేంద్రాలను నిర్మించడం చేస్తారు. వైద్యుల జట్టు వ్యాపాలాండ్ టాంగనీకాలలో ఉంచబడతాయి [సఫెన్]

దక్షిణాఫ్రికా వజ్రాలఅమ్మకంలో పెరుగుదల

పెటోరియా జూలై 14

కేంద్ర అమ్మకముసంస్థ (సెంట్రల్ సెల్లింగ్ ఆర్గనైజేషన్) ద్వారాఏప్రిల్ మే మాసాలలోపరుసగా 15 7000 000 ల 18 600 000 ల పౌండ్లు విలువగల దక్షిణాఫ్రికా వజ్రాలు అమ్ముడు పోయిన ఈ సంవత్సరం మొదటి ఐదు మాసాలలో అమ్ముడు పోయిన వజ్రాల మొత్తం విలువ 81 800 000 పౌండ్లుగత సంవత్సరం యిదేకాలంలో అమ్మకమైన వజ్రాల విలువ 77 500 000 ల పౌండ్లు

అల్జీరియా రెండుగా చీలి పోతుందా?

—:(o):—

నాయకత్వ విభేదాలవల్ల ప్రమాద పరిస్థితి

అల్జీర్స్ జూలై 15

నవోదిత స్వతంత్ర అల్జీరియా నాయకుల మధ్య తీవ్ర విభేదాలు చెలరేగడం కారణంగా అల్జీరియా రెండు భాగాలుగా చీలిపోయే ప్రమాదం ఏర్పడింది

అల్జీరియా ప్రెంచి పరిపాలన అంత మొందినప్పటి తన పదవిపైన అలాగే ఉంటున్న ఒక ఫ్రెంచి అధికారి నాయకులు ప్రజా స్వేచ్ఛ కు తమ నాయకత్వ సమస్యకే అధిక ప్రాధాన్యమిస్తుండట వల్ల అల్జీరియాలో విపత్కర పరిస్థితి ఏర్పడిందన్నాడు

ఆరు గెరిల్లా దళాలలో మూడు దళాలు యూసఫ్ బెన్ ఖెద్దా మితవాద ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటును ప్రకటించాయి

అల్జీరియా కు స్వాతంత్ర్యం సిద్ధించడంతోటే పోటీ నాయకుడు బెన్ బెల్లా నట్ల గౌరవాభిమానాలు గలిగివున్న సైనిక దళాలను కాబ్కాలిక ప్రభుత్వ ప్రధాని బెన్ ఖెద్దా రద్దుచేయ వయత్నించడంతో సైనిక సాధారణ సిబ్బంది కూడా బెన్ బెలాకే ఎక్కువ నాయకునిగా గౌరవిస్తుంది

కాని బెన్ బెల్లా అతని అనుచరులు తమ ప్రధాన కార్యసాధనాన్ని ఏర్పాటు చేసుకొన్న పశ్చిమ అల్జీరియా పట్టణం టెంసెన్‌లో ఒక ప్రతినిధి ఉప ప్రధాని పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ సంకల్పిస్తున్నాడన్న వార్త యథారథం కాదని ఖండించాడు

అల్జీరియా అంతటా సర్వ సాధారణమైపోయిన అరాజక చర్యలు, అతి నీచత్వం సాగుతున్న యూరోపియనుల అపహరణ అక్రమణ మొదలైనవాటిని అరికట్టడానికి ఏపక్షమూ శ్రద్ధ తీసుకోవడం లేదు

ముస్లిం జనాభాలోని విశృంఖల శక్తుల చర్యలుగా పరిగణించడం జరుగుతోంది.

అల్జీరియా స్వాతంత్ర్యానంతరం వందలాది రహస్యోద్యమ సైనికులు అంతర్ధానమైపోయారు.

ఆగస్టు 12న జరుగనున్న ఎన్నికలు పోటాడుకొంటున్న నాయకుల మధ్య పరిష్కారాన్ని సాధించ గలుగుతాయా అని చాలా మంది అనుమానపడుతున్నారు

సైనికాధికారులు ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తామన్నారు అయితే బెన్ బెల్లామాత్రం అధికారిక అభ్యర్థుల జాబితాకు "ఆమోదం" "కాదు" అనే మాత్రం ప్రజల అభిప్రాయాన్ని అడిగే పద్ధతిని సమేమిరా హింసించనని ప్రకటించారు

అభ్యర్థుల నిర్ణయం ఎవరు చేయాలన్నదే ఇంకా అనుమానంలో వుంది

అల్జీరియా ఇతరవరకు రెండు భాగాలుగా విడిపోలేదు. కాని ఉభయ పక్షాలూ తమతమ ప్రాంతాలలో బలంగా వున్నాయి పి.పి

కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి అతుల్య ఘోష్ నామినేషన్

న్యూఢిల్లీ జూలై 14

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య పరలోకగతులైన డాక్టర్ బి సి రాయ్ స్థానంలో పశ్చిమ బెంగాల్ ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అతుల్య ఘోష్‌ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నామినేటు చేశారని పి.ఐ.పి నేడు ప్రకటించింది [పి.టి ఐ.]

అజెర్‌బైజాన్‌లో వరదలు

6 గురి మృతి

బెహరాక్, జూలై 15

అజెర్‌బైజాన్‌లో తీవ్రమైన వరదల కారణంగా 17 గ్రామాలు విధ్వంసం కాగా ఆరుగురు మరణించారు పందల మంది నిర్వాసితులైనారు.

కలకత్తా సమీపంలో స్పిన్నింగ్ బ్యాలెన్సుల కర్మాగారం

కలకత్తా జూలై 14

స్పిన్నింగ్ బ్యాలెన్స్ కాటాలూ స్పిన్నులనూ స్పింగులనూ తయారు చేసే కర్మాగారం కలకత్తా చేరువలో యీ నెలలో ఏర్పడుతుంది. కలకత్తాలోని బర్డ్ అండ్ కో ప్రయివేట్ లిమిటెడ్ జార్జి సాలర్ అండుకో ప్రయివేట్ లిమిటెడ్ కలిసి ఏర్పాటు చేస్తున్నవి ఈ కొత్త ఫ్యాక్టరీ పెట్టుబడి ఖర్చు పా 1 50,000ల వరకూ అవుతుంది

న్యూకాజిల్ వ్యవసాయ ప్రదర్శన

లండన్ జూలై 14

రాయల్ అగ్రికల్చరల్ సొసైటి ఆఫ్ ఇంగ్లండ్ రాయల్ షో అధ్యర్యాన న్యూకాజిల్ అపాన్-టైన్‌లో జరిగిన వ్యవసాయ పశువులూ వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శన పోటీలను మొదటి రెండు రోజులలో 1000 మంది విదేశీయులు చూచారు వారిలో ఎరోపా దేశాల వారూ కామన్ వెల్త్ దేశాల వారూ కూడా ఉన్నారు.

పారతంత్ర్యంలోని జాతుల వారోత్సవం

—*—

నేటినుంచి జరపాలని అమెరికా అధ్యక్షుని నిర్ణయం

వాషింగ్టన్ జూలై 14

జాతీయ స్వాతంత్ర్యం హక్కుకై ప్రచ్ఛన్నయుద్ధంలోకి అన్ని జాతుల ప్రజల లక్ష్య సాధనకు పునరంకితం చేసుకోవలసింది అమెరికన్ ప్రజలకు అధ్యక్షుడు కెన్నెడీ విజ్ఞప్తి చేశారు

ఈ వెల 15 నుంచి 21వ తేదీ వరకు "పారతంత్ర్యంలోని జాతుల వారోత్సవం"గా జరపాలని ఆమోదిస్తూ కెన్నెడీ నిన్న ఈ విజ్ఞప్తి చేశారు. (పి. టి. ఐ.)

న్యూఢిల్లీ జూలై 13

అణ్వస్త్రపరీక్షల నిషేధానికి విజ్ఞప్తి చేస్తూ పదిలక్షల సంతకాలు సేకరించడానికి ఏర్పడిన సంఘానికి జాతీయ అధ్యక్షుడుగా ఉండడానికి మాదిరాష్ట్ర వతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అంగీకరించారు ఈ కమిటీ చైర్మన్ శ్రీ జె జె సింగ్ నేడు ఈ విషయాన్ని తెలిపారు

ఆయుధ పోటీకి స్వస్తి చెప్పడంలో సహకరించాలి

రష్యాకు కెన్నెడీ విజ్ఞప్తి

వాషింగ్టన్ జూలై 15

ఆయుధ పోటీని విరమించే విషయంలో స్వజనాత్మకమైన నూతన మార్గాన్వేషణలో తమతో సహకరించాలని రష్యాకు ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్నరాత్రి విజ్ఞప్తిచేసారు

ఒక వెలరోజుల నిరామాయంతరం జెనీవాలో 18 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం రేపు సోమవారం నుండి పునః ప్రారంభంకాగలదనికూడా ఆయన ఒక ప్రకటనచేస్తూ పేర్కొన్నారు.

జెనీవా నిరాయుధీకరణ చర్చలు అత్యంత ప్రాముఖ్యం కలిగినవనే కూడా ప్రెసిడెంట్ కెన్నెడీ పేర్కొన్నారు

చర్చిల్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగు

లండన్ జూలై 14

సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు గత రాత్రి బాగా నిద్రపట్టింది బ్రిటన్ మంత్రి వర్గంలో వచ్చిన మార్పులకు సంబంధించిన వార్తలను చదువుతూ ఆయన నేటి ఉదయం చాలా సేపు గడిపినట్లు తెలుస్తున్నది.

చర్చిల్‌ను అభినందిస్తూ వేలాదిపోస్టు కార్డులు పెలిగ్రాములు పుష్పగుచ్ఛాలు ఆయన చికిత్సపొందుతున్న మిడిల్‌సెక్స్ ఆస్పత్రిలో వచ్చిపడుతున్నాయి [ఎ పి]

లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడుగా జపాన్ ప్రధానిఎన్నిక

టోక్యో, జూలై 14

లిబరల్ డెమోక్రాటిక్ అధ్యక్షుడుగా జపాన్ ప్రధాని హయాటో ఇకేడా నేడుతిరిగి ఎన్నికైనారు.

రెండు హాలాలక్రితం జరిగిన ఎన్నికలలో ఇకెడాపార్టీకి అత్యధిక మెజారిటీ లభించింది. నేటి ఎన్నికలలో ఇకెడావాయకత్వం ఆమోదితంగా కొనసాగే అవకాశం ఏర్పడింది

ఎ పి

డబ్లిన్ ఐరిష్ రిపబ్లిక్ జూలై 15

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ నిన్న ఐరిష్ రిపబ్లిక్‌కు ప్రెసిడెంటు దివకేరా ఇచ్చిన విందులో

అల్జీరియాలో సామరస్య సాధనకు నాసర్ కృషి

కైరో జూలై 15

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ అల్జీరియా వాయకుల మధ్య ఐక్యత తీసుకోరావటానికి ఇప్పటికే తన కృషిని కొనసాగిస్తూనే ఉన్నారు ఈ వార ప్రారంభంలో ఆయన బెన్ బెల్లాతో చర్చలు జరిపారు. తమ విభేదాలను సమరసంగా పరిష్కరించుకోవాలని బెన్ బెల్లా బెన్ ఖెద్దాలకు ఆయన విజ్ఞప్తులు పంపారు

అల్జీర్స్‌కు రష్యా దౌత్య ప్రతినిధులరాక

అల్జీర్స్ జూలై 15

అల్జీరియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఇక్కడికి రావలసిన ఇద్దరు సోవియట్ రాజకీయ వేత్తలు నిన్న రాత్రి యిక్కడికి వచ్చియుంటారు. కాని వారికాక మాత్రం అధికారికంగా ఇంకా ప్రకటింపబడలేదు. ఈ యిద్దరు "పర్మెతకెవరిక్" అంగడియు జరినివ్ అను సోవియట్ విదేశాంగ శాఖ మధ్య తరగతి అధికారులు కావచ్చునని యిక్కడ అనధికార వరాల ద్వారా తెలుస్తున్నది

అల్జీరియాలో రష్యా దౌత్య ప్రతినిధి నియామకానికి ఇతర పరిపాలనా ఎర్పాట్లుకు వీరిద్దరే ముఖ్యంగా కార్యులని చెప్పబడుతున్నది (ఎ. పి)

ఇందిరావతి నది వరదలు

జగదల్‌పూర్ జూలై 15

గత బుధవారం నుంచి భారీ వర్షాల ఫలితంగా ఇంద్రావతి నదికి తీవ్రమైన వర్షాలు తగిలాయి రెండు పెద్ద వంతెనలు వర్షాలలో మునిగిపోయినట్టు వార్తల వల్ల తెలుస్తున్నది.

శాంతి మహాసభలో 14 గురు చైనీస్ ప్రతినిధులు!

మాస్కో జూలై 15

ఇక్కడ జరుగుతున్న ప్రపంచ శాంతిమహాసభలో పాల్గొనటానికి వివిధ దేశాలు పంపిన ప్రతినిధి వర్గ సభ్యుల సంఖ్యను తెలుపుతున్న సోవియెట్ వివరణకం ఒకరు చైనా పేరు ఎత్తేవరకు పేడుకవర్గంలో ఉన్నవారంతా ఘోలుసనవ్వి చప్పట్లు కొట్టారు

ఆ దేశంనుండి 14 మంది ప్రతినిధులు మాత్రం ఈ సభలో పాల్గొన్నారని సోవియట్ వివరణకర్త అన్నారు.

ప్రపంచ శాంతి మహాసభకు అన్ని దేశాలనుంచి ఎక్కువ మంది ప్రతినిధులను 190 మందిని అమెరికా పంపింది

మిగతాదేశాలు బెల్జియం 174 బ్రిటన్ 142 భారతదేశం 180 ఫ్రాన్స్ 118 ఇటలీ 105 జపాన్ 104 సోవియట్ యూనియన్ 101 అర్జెంటినా 15 కెనడా 54 మంది ప్రతినిధులను పంపాయి

ఇతర చిన్న దేశాల ప్రతినిధి వరాలుకూడా ఈ మహాసభలలో పాల్గొన్నాయి

రాయిటర్

తూర్పు జర్మనీకి పశ్చిమ జర్మనీ ఋణ సహాయం అవసరం

పశ్చిమ బెర్లిన్ జూలై 15

పశ్చిమ జర్మనీ కేంద్ర ప్రభుత్వం తరఫున పనిచేసే ఆర్థిక రాజకీయ వేత్తలకు ఒక కొత్త సమస్య పొడసూపింది ఈ గడ్డు సమస్య పరిష్కార మార్గం బెర్లిన్ విషయంపై వివరకు తూర్పు-పశ్చిమ జర్మనీ సంబంధాలపైనను ప్రబలమైన ఫలితాలు నివ్వవచ్చునని అభిజ్ఞుల అభిప్రాయం రష్యా అక్రమితమైన తూర్పు జర్మనీ ఇటీవలనే పశ్చిమ జర్మనీని డబ్బై అయిదు కోట్ల డాలర్లు ఋణాన్ని అర్థించింది అయితే ఋణాన్నిస్తూ అధికార పక్షాలు తూర్పు జర్మనీ ప్రభుత్వం మంచి పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి ఇంకా తెరలేదు. ఇంతకీ తూర్పు జర్మనీకి కావల్సింది వేలకొద్దు పారిశ్రామిక ఉత్పత్తి సరకులు పూరించుకుంటే తూర్పు జర్మనీ ఆర్థిక వ్యవస్థ సుస్థిరపడుతుంది వ్యవసాయ దిగుమతులు వస్త్రాలు రసాయనిక ద్రవ్యాలు మొత్తం దిగుమతులూ నూటికి అయిదు పాళ్లు మాత్రం ఋణం సరిగమైన వడ్డీపైన వదేళ్ళలో తీరుమానం అయ్యేలాగున ఏర్పాటు కొంతకాలం గడచిన పిదప రాబియట్ ఖనిజ తైలం ఇవ్వడంతో అవ్వ చెల్లింపు ప్రారంభమవుతుంది

ఈ ఆర్థిక సహాయాన్ని గూర్చి పశ్చిమజర్మనీ ఇంకా ఎట్టి అధికార ప్రకటన చేయలేదు ఇంతకు పూర్వం సోవియట్ జోన్ పశ్చిమజర్మనీల మధ్య ఉన్న ఆర్థికపుటోడంబరిల సాధారణంగానే వస్తుతాత్మిక సహాయం కూడా ఉంటుందని అరికమంత్రిత్వశాఖ పేర్కొన్నది. తూర్పు జర్మనీ పడుచున్న ఆర్థిక చిక్కులను పరిష్కరించడానికి పశ్చిమ జర్మనీ సంసిద్ధత ఈ ప్రకటన ద్వారా వెల్లడియైనది. ఇంతకీ తూర్పుబెర్లిన్‌లో జరిగిన వాణిజ్య ఒప్పందం వల్ల పశ్చిమ జర్మనీకి ఆర్థికంగా కలిసి వచ్చేది ఏమీ లేదు తూర్పు జర్మనీ ప్రజలకు ఆహారం మందులు సప్లయి చేయడానికి పశ్చిమ జర్మనీ సిద్ధంగా ఉన్నప్పటికి తూర్పు జర్మను ప్రభుత్వ నాణ్యమైన ఉత్పత్తి పరకునే కొనుతున్నారు "సోషలిస్టు" ఆర్థిక వ్యవస్థలోనికి అవసరవకల్ని సవరించడానికి పశ్చిమజర్మనీ ద్రవ్య సహాయం ఉపయోగిస్తున్నారు. తూర్పు పశ్చిమ జర్మనీల మధ్య పట్టుదలలు పెరిగే పరిస్థితులు విషమించిన సమయంలో సోవియట్ జోన్ ప్రభుత్వ- అప్పుఇవ్వమని అడిగింది ఇట్టి పరిస్థితులు మొత్తం ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపెట్టు సోవియట్ అధినంలో ఉన్న ఇతర తూర్పు దేశాలను ఆర్థిక సహాయం అర్థించినప్పుడు ఇదివరకెన్నడూఎరకిలేకుండా పరిగణకలిసిరాలేదు బైదా తూర్పు జర్మనీకి ఆహార ద్రవ్యాల ఎగుమతులన్నిటిని అపుతేసింది ఇంకా అప్పుల ఇవ్వడానికి రష్యా సిద్ధంగాలేదు గత వదహారు మాసాల్లోనూ ఇచ్చిన అప్పు సుమారు 280 కోట్ల డాలర్లు నిలిచి పోయింది. బ్రిటిష్ ప్రభుత్వం నుండి కూడి ద్రవ్య సహాయం లభించడానికి అవకాశాలు లేవు

ఈ లోపుప సోవియట్ జోన్ లోని పారిశ్రామిక ఉత్పత్తి దిగజారింది దేశమంతా నిర్బంధ ఉమ్మడి సేద్యం ప్రవేశ పెట్టడంతో పైరు పరిగా పండకపోవంట డిగుబడి కాలేదు. తూర్పు జర్మనీ ప్రజల ఇక్కట్లను పొగొట్టి ఇబ్బందులను నివారించాలని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తనకు నైతిక బాధ్యత కలదనుకుంటున్నది. ప్రస్తుతం అర్థించిన ద్రవ్య సహాయం ద్వారానో ఆహారాది సరకులు సరఫరా చేసియో బాధా విసుక్కుంటు చేయాలని పశ్చిమ జర్మనీ భావిస్తున్నది. ఇప్పుడు తూర్పు పశ్చిమ జర్మనీ దేశాలసుధ్యసున్న ఉద్రేక పూరితమైన పటుదలను సడపించి బెర్లిన్ విషయం పరిష్కరించమని పశ్చిమ జర్మనీ అడగవచ్చును.

(యు.పి.యన్.)

అడినోవర్ తరువాత ఎవరు?

—:(o):—

పశ్చిమ జర్మన్ నాయకత్వ సమస్యపై ఊహాగానాలు

బాన్ జూలై 15

సంవత్సరం జూన్ మొదటి వారంలో క్రిస్టియన్ డెమోక్రాటిక్ యూనియన్ రాజకీయ పక్ష మహాసభ డార్ట్‌మండ్‌లో జరిగింది జర్మన్ భవిష్యత్తులో కొన్ని చెప్పుకోదగ మార్పులు ఈ సమావేశం మూలంగా జరిగాయి శ్రీ జోసెఫ్ హెర్మాన్ డూఫెన్ జాతీయ పక్ష నాయకుడుగా ఎన్నికయ్యాడు ఈయన ఉత్తర రైన్-వెస్ట్‌ఫేలియా రాష్ట్రానికి దేశీయాంగ మంత్రి ఇకముందు డాక్టరు అడినావర్ అతన్ను వాక్రమిస్తాడు క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీలోని ఉన్నత వర్గాలలో కొన్ని అభిప్రాయ భేదాలు ఏర్పడడమే ఈ మార్పుకు కారణం. 1963లో డాక్టరు అడినావర్ విరమించనున్నారు. ఇకముందు ప్రభుత్వాధినేతకు రాజకీయ పక్ష నాయకునికి మధ్య ఎక్కువ సంబంధాలు ఉండవు.

డూఫెన్ పక్షము రాజకీయ వేత్త తంత్రజ్ఞుడు పక్షనాయకుడు మంత్రి క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీలో పైకి వస్తున్న నాయకులలో ప్రథముడు డాక్టరు అడినావర్ స్థానంలో పార్టీ నాయకుడు డూఫెన్ రావడానికి అవకాశాలున్నాయి. అయితే జర్మనీ ప్రభుత్వాధ్యక్షుడు ముఫెన్ అవుతాడా అన్నది మీమాంస ఏమైనప్పటికి డూఫెన్ మంచి పలుకుబడిగల రాజకీయ దురంధరుడు

డూఫెన్ జన్మస్థానం వెస్ట్ ఫేలియా నగరం తండ్రి మోటారు కంట్రాక్టరు బెర్లిన్ మహానగరంలో న్యాయవాది వృత్తిలో ప్రవేశించి ఖ్యాతి వార్జించాడు 19ంలో కమ్యూనిస్టు సమర్థకుడు ఎర్నెస్టు తెల్మాన్ తరుపున వాదించాడు గత యుద్ధంలో సామాన్య సైనికునిగా పనిచేసి యుద్ధానంతరం మరల న్యాయవాది వృత్తి పారంభించాడు కార్మికుల తరఫున వాదించి మంచి పేరు సంపాదించాడు నేడు డూఫెన్ కంపెక్కు వాణిజ్య సంస్థలలో పాలక వర్గ సభ్యత్వం కలదు ప్రముఖ రాజకీయ వేత్తగనే గాక డూఫెన్ కంపెనీ న్యాయవాదిగా ఖ్యాతిని పొందాడు పాయకారాలు సంప్రతింపులు నిర్వహించడంలోనూ డూఫెన్ అందవేసిన చేయి.

విదేశాంగ రాజకీయాలలో డూఫెన్ అభిప్రాయాలకు ప్రస్తుత అనుసరిస్తున్న వైఖరికి చాలభేదం ఉంది డూఫెన్ వర్గానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి అంటే ప్రీతి అడినావర్ వర్గానికి ఫ్రెంచి విదేశాంగ నీతి అంటే ఇష్టం వాస్తవానికి వ్యాపి చెందుతున్న ఐక్య యూరపియన్ వివిధ పరిస్థితులలో గ్రేట్ బ్రిటన్ స్థానం కలకమవుతుండడం చేత బ్రిటిష్ విదేశాంగ నీతిని అనుసరించక తప్పదని డూఫెన్ సిద్ధాంత

పాలనా నిర్వాహకుడుగా డూఫెన్ తన కర విషయాలో నిర్దిష్టమైన అభిప్రాయాలు కలవాడు. ఎన్నికల్లో తన పార్టిని గెలిపించే పథకాలు అనుసరించడానికి దృఢసంకల్పితుడై యున్నాడు ఇన్నాళ్లు పార్టి అంతా డాక్టరు అడినావర్ వెలుకబడి చాటున మరుగబడిపోయి ఉంది పార్టి క్రింది వర్గాల్లో సమ్మతం కలుగు పర్యాటలు చేయాలని డూఫెన్ అభిప్రాయం జిల్లా స్థానిక స్థాయిలో పునర్వ్యవస్థ స్థికరించి పార్టిని పెక్కు మంది ఆకర్షించే విధంగా రూపొందించాలని డూఫెన్ అన్నిచోట్ల పర్యటించి పార్టి మెజారిటి దెబ్బతిన్నది. అటువంటి పరిస్థితి మరల ఏర్పడకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి చదువుకున్న వారిలో బుద్ధిమంతులవల్ల గతసారి పార్టీకి అన్యాయం జరిగింది వారిని ఏలాగైనా కూడా గట్టుకోవాలని డూఫెన్ ప్రయత్నిస్తున్నాడు (యు పి యస్)

బ్రిటన్‌లో మోటారు సైకిల్ ప్రయాణీకులకు శిరస్త్రాణాలు

చట్ట రూపొందించే అవకాశం

లండన్ జూలై 14

బ్రిటన్‌లోని మోటారు సైకిళ్ళు తోలే వ్యక్తులు నిర్బంధంగా శిరస్త్రాణాలు ధరించాలని బహుశా చట్టంచేయబడుత